ప్రజాశక్తి

శుక్రవారం 2 జూన్ 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా


విజయవాడలో చెక్కు పంపిణీ చేస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు తదితరులు

రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా ప్రభుత్వం కృషి

రైతు భరోసా జమలో ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కలెక్టర్లు డిల్లీరావు, రాజాబాబు

ప్రజాశక్తి - విజయవాడ, ఉయ్యూరు : రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా వారి అభివద్ధికి, సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కలెక్టర్లు ఎస్.డిల్లీరావు, పి.రాజాబాబు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం కర్నూలు జిల్లా పత్తి కొండలో వైఎస్సార్ రైతు భరోసా ద్వారా ఇన్‌పుట్ సబ్సిడీ రైతుల ఖాతాలలో జమ చేసిన కార్యక్రమాన్ని విజయవాడలోని రైతు శిక్షణ కేంద్రం నుండి ప్రత్యేక ప్రసారం ద్వారా జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి వీక్షించారు. అనంతరం జిల్లాకు చెందిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ చెక్‌ను అందజేశారు. అలాగే కష్ణాజిల్లా ఉయ్యూరులోని కాకర్ల కన్వెన్షన్ హాల్‌లో వైఎస్సార్ రైతు భరోసా – పి ఎం కిసాన్ 2023 –24 మొదటి విడత రైతు భరోసా, మార్చి ఏప్రిల్ మే నెలలో అకాల వర్షాల – ఇన్ పుట్ సబ్సిడీ విడుదల జిల్లా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రైతులతో వ్యవసాయ శాస్త్రవేత్తల చర్చాగోష్ఠి అనంతరం జిల్లా కలెక్టర్ రాజాబాబు, పెనమలూరు, పామర్రు ఎంఎల్ఎలు కొలుసు పార్థసారధి, కైలే అనిల్ కుమార్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జన్ను రాఘవరావు తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి మాజీ (మిగతా 6లో)

ఉయ్యూరులో చెక్కు పంపిణీ చేస్తున్న కలెక్టర్ రాజాబాబు, ఎంఎల్ఎలు సారథి, కైలే



బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు, ఎంఎల్ఎ వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి, కమిషనర్ దినకర్

రాజధానిలో ఇళ్ల పట్టాల పంపిణీ

'పశ్చిమ' లబ్ధిదారులు 2,400 మంది నిడమర్రు పయనం

ప్రజాశక్తి - విజయవాడ : రాజధానిలో పేదలకు సైతం ముఖ్యమంత్రి భాగస్వామ్యం కల్పిస్తూ ఇళ్ళ స్థలాల మంజూరు చేయడం బహత్తర సంకల్పమని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. సీఆర్‌డీఏ పరిధిలోని రాజధాని ప్రాంతం ఆర్ 5 జోన్లోని నిడమర్రులో పేదలకు మంజూరైనా ఇళ్ల స్థలాల పట్టాలను అందుకునేందుకు విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి గురువారం 2,400 లబ్ధిదారులు 60 బస్సుల్లో అక్కడికి వెళ్లారు. కలెక్టర్ ఎస్.డిల్లీరావు, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, స్థానిక శాసనసభ్యులు, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నగరానికి చెందిన 27,031 మంది లబ్ధిదారులకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేయగా ఇప్పటికే సెంట్రల్, తూర్పు నియోజకవర్గాలకు చెందిన లబ్ధిదారులకు పట్టాలను క్షేత్రస్థాయిలోనే పంపిణీ చేసినట్లు చెప్పారు. పశ్చిమ నియోజకవరానికి సంబంధించి 3,254 మందికి ఇళ్ళ స్థలాలు మంజూరు చేసినట్లు చెప్పారు.

కాల్వల మరమ్మతులు జరిగేనా ?

పేరుకుపోయిన తూడు, నాచు, గుర్రపుడెక్క ● బలహీనంగా కాల్వ గట్లు ● కొలిక్కిరాని టెండర్ల ప్రక్రియ

● రూ.45.88 కోట్ల అంచనాతో 208 పనులకు ప్రతిపాదన ● రూ.29 కోట్లకు మాత్రమే ప్రభుత్వం ఆమోదం

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

ఏటా ఖరీఫ్ సాగునీరు విడుదలకు ముందు కాల్వల పూడికతీత పనులు నిర్వహిస్తారు. అయితే ఈ ఏడాది పక్రియ ఇంకా ప్రారంభం కాలేదు. ఆపరేషన్ అండ్ మెయింటినెన్స్ (ఓఅండ్ఎం) పనులకు సంబంధించి రూ.45.88 కోట్ల మేర అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపితే, రూ.29.25 కోట్ల విలువైన పనులకు మాత్రమే ఆమోదం తెలిపింది. దీంతో ఆ మేరకే జలవనరుల శాఖ సంబంధిత పనులకు టెండర్లు పిలిచింది. ఈనెల 5 నుంచి 13వ తేదీ మధ్య ఈ పనులకు సంబంధించి టెండర్లు ఖరారు చేయనున్నారు. త్వరలో సాగునీరు విడుదల కానున్న నేపథ్యంలో కాల్వల్లో పూడిక తీత, గట్ల మరమ్మతులు ఎంత వరకు జరుగుతాయనేది ప్రశ్నార్థకంగా మారింది. సకాలంలో కాల్వలకు మరమ్మతులు నిర్వహించకపోతే శివారు ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించలేని దుస్థితి నెలకొంటుంది. కృష్ణాజిల్లాలోని ఇరిగేషన్, డ్రైనేజీ వ్యవస్థలు



అస్తవ్యస్తంగా ఉన్నాయి. పంట కాల్వలు, మురుగు కాల్వల నిర్వహణలో అధికారులు అలసత్వం ప్రదర్శించడం రైతులకు శాపంగా మారింది. కష్ణా డెల్టాలో పంట కాల్వలు, మురుగు కాల్వలకు ఈ ఏడాది (మిగతా 6లో)

తిరువూరు మరియు పరిసర ప్రాంత ప్రజలకు గొప్ప శుభవార్త!!
మీ అందరికీ ఎంతో సుపరిచితమైన
డా॥ పెనుమల్లి నాగేశ్వరరావు గారి
జయకృష్ణ హాస్పిటల్
Better care... Better health

బోసుబొమ్మ సెంటర్, మెయిన్‌రోడ్, తిరువూరు.
సెల్ : 70327, 26216, 99485 14574
2023 జూన్ 2వ తేదీ శుక్రవారం ఉదయం గం. 10-26 ని.లకు
ముఖ్య అతిథులు

గౌ॥ శ్రీ కేశినేని శ్రీనివాస్ (నాని) గారు
పార్లమెంట్ సభ్యులు, విజయవాడ

గౌ॥ శ్రీ కొక్కిలిగడ్డ రక్షణనిధి
శాసనసభ్యులు, తిరువూరు

గౌ॥ శ్రీ సండ్ర వెంకట వీరయ్య గారు
శాసనసభ్యులు, సత్తుపల్లి (తెలంగాణ)
అందరికీ అందుబాటులో అత్యాధునిక సదుపాయాలతో
నూతన భవనంలోకి మార్చబడుతుంది.
కావున మీకిదే మా ఆహ్వానం
ప్రత్యేక అతిథులు
శ్రీ కె.యస్.జవహర్, మాజీ మంత్రివర్యులు
శ్రీ నల్లగట్ల స్వామిదాసు, మాజీ శాసనసభ్యులు
శ్రీమతి నల్లగట్ల సుధారాణి, మాజీ జెడ్‌పి చైర్‌పర్సన్
శ్రీమతి దిరిశం పద్మజ్యోతి, మాజీ శాసనసభ్యురాలు
శ్రీ శావల దేవదత్, ఇన్‌ఛార్జి, తెలుగుదేశం పార్టీ, తిరువూరు
శ్రీమతి గత్తం కస్తూరిబాయి, చైర్మన్, తిరువూరు నగర పంచాయతీ
శ్రీమతి గద్దల భారతి, యంపిపి, తిరువూరు
శ్రీ యరమల రామచంద్రారెడ్డి, జెడ్‌పిటిసి, తిరువూరు
శ్రీ శీలం నాగనర్సిరెడ్డి, ఎ.యం.సి చైర్మన్, తిరువూరు
శ్రీ తాళ్ళూరి రామారావు, మాజీ ఎంఎసి చైర్మన్, తిరువూరు
అన్ని కంపెనీల ఇన్సూరెన్స్ సదుపాయం కలదు.

డా॥ పెనుమల్లి నాగేశ్వరరావు
M.B.B.S., M.D.(జనరల్ మెడిసిన్) Dip. Diabetology
జనరల్ ఫిజిషియన్, షుగర్ వ్యాధి ప్రత్యేక నిపుణులు
Reg. No. 56055.
24 గంటలు పూర్తి స్థాయిలో వైద్యసేవలు అందించబడును.
- జనరల్ మెడిసిన్ - జనరల్ సర్జరీ / లాపరోస్కోపి
- ఆర్థోపెడిక్స్ - కిడ్నీ, యూరాలజీ - డయాలసిస్

బ్రిజ్‌భూషణ్‌ను పదవి నుండి తప్పించాలి

ఎల్ఐసి మహిళా ఉద్యోగుల సమన్వయ కమిటీ డిమాండ్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : భారత రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన భారత రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ని పదవి నుంచి తొలగించాలని ఎల్ఐసి మహిళా ఉద్యోగుల సమన్వయ కమిటీ కన్వీనర్ కె.భవానీదేవి డిమాండ్ చేశారు. వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. రెజ్లర్ల పోరాటానికి మద్దతుగా గురువారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో విజయవాడ గవర్నర్‌పేటలోని ఎల్ఐసి కార్యాలయం బయట, నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా భవాని మాట్లాడుతూ ఒలింపిక్స్‌లో దేశానికి పతకాలు సాధించిన మహిళా క్రీడాకారుల ఆవేదనను కేంద్ర ప్రభుత్వం పట్టించుకో కపోవటం దుర్మార్గమన్నారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకున్న తర్వాతే నామమాత్రంగా కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారన్నారు. నిందితుడు అధికార పార్టీ ఎంపీ కావడంతోనే అతనిపై చర్య తీసుకోకుండా కాపాడుతున్నారని విమర్శించారు. పార్లమెంట్ నూతన భవనం ప్రారంభం రోజున నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న రెజ్లర్లను అడ్డుకుని కేసు పెట్టారని, ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నెల రోజులుగా నడుస్తున్న ఆందోళనా శిబిరాన్ని తొలగించి నిలువ నీడ లేకుండా చేయటం దారుణమన్నారు. ప్రజాస్వామ్య వాదులంతా క్రీడాకారులకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ మచిలీపట్నం డివిజన్ సంయుక్త కార్యదర్శి చిలకలపూడి కళాధర్ మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం స్పందించి వెంటనే బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ని భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్ష పదవి నుంచి వెంటనే తప్పించి సత్వరమే రెజ్లర్లకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. భవిష్యత్తులో మరింత మంది మహిళా మల్లయోధులు ముందుకొచ్చి భారత్‌కి పతకాలు తీసుకొచ్చేలా దారిచూపెట్టాల్సిన ప్రభుత్వమే ఈ విధంగా మౌనంగా ఉండటం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ మచిలీపట్నం డివిజన్, సంయుక్త కార్యదర్శులు చిలకలపూడి కళాధర్, ఎస్.ఎం.కె.ప్రసాద్, ఉపాధ్యక్షుడు, ఎస్.కె.రహీముద్దీన్, జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యుడు ఎల్.ఆనంద్, విజయవాడ స్థానిక బ్రాంచిల నాయకులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

నిరసన చేస్తున్న దృశ్యం

పేకాటరాయుళ్లు అరెస్ట్

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల సమీపంలో పేకాట ఆడుతున్న 9 మంది జూదరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నందిగామ రూరల్ సిఐ ఐవి నాగేంద్ర కుమార్ ఆదేశాల మేరకు రాబడిన సమాచారం మేరకు గురువారం సాయంత్రం స్థానిక ఎస్ఐ పివిఎస్ సుబ్రహ్మణ్యం సిబ్బందితో పేకాట శిబిరం పై దాడి చేశారు. 9 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.2260 నగదు స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు.

ఇంటర్మీడియట్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్‌లో మొదటి సంవత్సరంలో ప్రవేశానికి వృత్తి విద్యా కోర్సులు, జనరల్ గ్రూపులు అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ రెబ్బ మురళీ తెలిపారు. గురువారం పలువురు విద్యార్థులకు అడ్మిషన్ పత్రాలు కళాశా లలో అందజేశారు. ఒకేషనల్ ఐదు, గ్రూపులు, జనరల్ నాలుగు గ్రూపులున్నాయన్నారు. పదో తరగతి పాసైన విద్యార్థులకు అడ్మిషన్లు ఇస్తున్నామన్నారు. తరగతులు కూడా ప్రారంభమయ్యాయన్నారు.

రైతు భరోసా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-గంపలగూడెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో కులం, మతం, వర్గం, పార్టీ అనే అభిప్రాయ భేదాలు లేకుండా అభివృద్ధికి పాటుపడుతున్నట్లు తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి తెలిపారు. గురువారం నాడు గంపలగూడెం లోగడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. తద్వారా 63 లక్షలతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గంపలగూడెం గ్రామ అభివృద్ధికి కాను 40 లక్షల రూపాయలు కేటాయింపు చేసినట్లు తెలిపారు. అందులో ప్రధానంగా ప్రజల దాహార్తిని తీర్చేందుకు 30 లక్షల రూపాయలు తక్షణమే ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామంలో పలుచోట్ల విద్యుత్ విస్తరణ పనులకై మరో 10 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోట పుల్లమ్మ, ఎంపీడీవో వై పి రెడ్డి, మాజీ ఎంపీపీ కోట దాసు,వైసిపిపట్టణ అధ్యక్షుడు కే నరసింహారావు, మాజీ సర్పంచ్ కోట ఎంపీటీసీలు కొత్తగుండ్ల లావణ్య, పి రజని, కోటేశ్వరరావు, ఈవో జి శ్రీనివాసరెడ్డి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో జరుగుతున్న నిత్య అన్నదానానికి ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నగరంలోని మల్లికార్జున పేటకు చెందిన శ్రీ జంపన ఏడుకొండలు రమని దంపతులు 10,116 రూపాయలు ,ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన బద్దుల సాయి త్రినాథ్ 5,116 రూపాయలు విరాళంగా ఆలయ అధికారులకు గురువారం అందించారు. అనంతరం దాతలకు అమ్మవారి స్వామివారి శేష వస్త్రాలు ప్రసాదాలు అందజేశారు.

నిమ్మరసం పంపిణీ

ప్రజాశక్తి-మైలవరం : వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్థానిక లకిరెడ్డి హనీమిరెడ్డి కాంప్లెక్స్ వద్ద ఏర్పాటుచేసిన శిబిరంలో గురువారం నిమ్మరసాన్ని పంపిణీ చేశారు. దాతలు బొమ్ము రెడ్డి శివ కుమార్ రెడ్డి కుమారులు బొమ్ము రెడ్డి నిహల్ రెడ్డి,నికేతరెడ్డి ల సహకారంతో నిమ్మరసం, గ్లూకోజ్ వాటర్ తో పాటు మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గత 18 రోజులగా దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఆలమూరు చంద్రం, పుల్లారెడ్డి, సతీష్ రెడ్డి, కస్తాల శివ పాల్గొన్నారు.

నిమ్మరసం పంపిణీ చేస్తున్న శివకుమార్ రెడ్డి తదితరులు

జగనన్న ఇళ్ల నిర్మాణాల పరిశీలన

జగనన్న ఇళ్లనిర్మాణాలు పరిశీలిస్తున్న ఎంఎల్ఏ

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను చేపట్టిందని త్వరితగతిన గహాలు నిర్మించేందుకు ప్రభుత్వం అన్నిరకాల ప్రోత్సాహకాలు అందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. మండల పరిధిలోని నవాబుపేట గ్రామం లోని జగనన్న కాలనీ నందు నిర్మాణాలలో ఉన్న గహాలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా జగనన్న కాలనీ నందు ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని , గతంలో ఒకే చోట 50 నుండి 100 ఇల్లు మాత్రమే ఉండేవి అన్నారు,నేడు జగనన్న పాలనలో ఒకే చోట సామూహికంగా వేలాది ఇల్లు నిర్మాణం జరగడంతో వీటిని ఊర్లు అనడం సమంజసంగా ఉంటుందని తెలిపారు. జగనన్న కాలనీ నందు అన్నిచోట్ల త్రాగునీరు, విద్యుత్తు,రోడ్లు,డ్రైన్లు తదితర మౌలిక వసతులు యుద్ధ ప్రాతిపదికన శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరు కూడా దగ్గరలో ఉన్న సచివాలయం నందు దరఖాస్తు చేసుకోవాలని తద్వారా వారికి స్థలాన్ని కేటాయించి ఇల్లు నిర్మించుకునేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గింజుపల్లి శ్రీనివాసరావు,వార్డు మెంబర్ పుప్పాల శ్యామల,గింజుపల్లి మధు,భావన బాలరాజు,కట్ట శివకృష్ణ,పుప్పాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మరో ఏడాదిపాటు హెచ్ఐవి బాధిత పిల్లలకు ప్రతి మాసం పోస్టర్ కేర్ పౌష్టికాహార పంపిణీని చేయనున్నట్లు కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు వెల్లడించారు. గురువారం ట్రస్ట్ కార్యాలయంలో ట్రస్ట్ సిబ్బంది బాలబాలికలు నిర్వహించిన తన జన్మదిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సహకారంతో హెచ్ఐవి బాధిత బాల బాలికలకు మరింత ప్రయోజనం చేకూరేలా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం బాధిత బాలలకు రూ.5000 విలువైన పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రేయస్సు ప్రతినిధి కోటేశ్వరరావు, ట్రస్ట్ సిబ్బంది, బాలబాలికలు పాల్గొన్నారు.

డ్రోన్ సర్వే ప్రారంభం

ప్రజాశక్తి - గంపలగూడెం : మండల వ్యాప్తంగా కొనసాగుతున్న జగనన్న శాశ్వత భూహక్కు పథకంలో భాగంగా డ్రోన్ సర్వే వేగవంతంగా కొనసాగుతుంది. గురువారం మండలంలోని తునికిపాడు గ్రామంలో వైయస్సార్ మండల పార్టీ అధ్యక్షుడు చావా వెంకటేశ్వరరావు ఈ డ్రోన్ సర్వేను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్రలో జరగని వినూత్న పథకాన్ని ప్రవేశపెట్టి రైతన్నలకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రికి కతజ్ఞతలు తెలిపారు.

ఆన్‌లైన్ సర్వీసు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణంలో పాత బస్టాండ్ సెంటర్లో కే.జే.ఎన్ ఆన్లైన్ సర్వీస్ పేరుతో ఏర్పాటుచేసిన ఆన్లైన్ సర్వీస్ కేంద్రాన్ని గురువారం ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు ప్రారంభించారు. అనంతరం నిర్వాహకుడు షేక్ ఆరిఫ్ కు శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ షేక్ మస్తాన్, ముస్లిం చైతన్య వేదిక అధ్యక్షులు దుబాయ్ కరిముల్లా, చల్లా బ్రహ్మం, సాంబశివరావు, పట్టణ కౌన్సిలర్లు మారం అమరయ్య, యాకుబ్ అలీ(కట్టప్ప), షేక్ ఖాళిక్, వైసిపి నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

పుస్తకపఠనం ద్వారానే విజ్ఞానం

ప్రజాశక్తి-మైలవరం : పుస్తక పఠనం ద్వారానే విజ్ఞాన అభివృద్ధి అని స్థానిక జడ్పీహెచ్ హై స్కూల్ ఉపాధ్యాయుడు డివిఎన్ ప్రసాద్ అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా స్థానిక శాఖ గ్రంథాల యంలో గురువారం విద్యార్థులచే అరేబియన్ నైట్స్ కథల పుస్తకాలు చదివించారు. ఈ సందర్భంగా ప్రసాద్ సైన్స్ అండ్ టెక్నాలజీ గురించి వివరించారు.అనంతరం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సయ్యద్ అహ్మద్, రాజేంద్రప్రసాద్, రాంబాబు, పాఠకులు, పాల్గొన్నారు. ప్రజాశక్తి-జగ్గయ్యపేట : కష్ణాజిల్లా గ్రంథా లయ సంస్థ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట గ్రేడ్ 1 శాఖా గ్రంథాలయం నందు 25వ గురువారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12. గంటల వరకు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే పుస్తక పఠనం చేయించారు. తదుపరి గ్రంథపాలకురాలు విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. పర్యావరణను ఏవిధముగా రక్షించగలమో వారిచే చెప్పించారు. తదుపరి కూచిపూడి నాట్యంను విద్యార్థులకు ఉపాధ్యాయురాలు శ్రీమతి కె.భారతి దేవి నేర్పించారు. చివరిగా విద్యార్థులు క్యారమ్స్, చెస్ ఆటలు ఆడించినాము. ఈకార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి శ్రీమతి ఆలేటి. ప్రభ, గ్రంథాలయ సిబ్బంది రమేష్, సత్యవతి, ఉపాధ్యాయులు డి.బాబురావు పాల్గొన్నారు. ప్రజాశక్తి - గంపలగూడెం : వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా పెనుగోలను గ్రంథాలయంలో గురువారం విద్యార్థులకు కుందేలు కథలు చదివి, చెప్పించినట్లు గ్రంథాల ఇంచార్జ్ జ్యోతిర్మయి తెలిపారు. ఉపాధ్యాయులు నాగరాజు విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ చెప్పిన అనంతరం ప్రాతిపదిక్షలు నిర్వహించారు. విజేతలకు ప్యాడ్లు బహుమతిగా అందజేశారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- తిరువూరు ఎంఎల్ఏ కొక్కిలిగడ్డ రక్షణనిధి

ప్రజాశక్తి -తిరువూరు : నిరంతరం పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో వైసిపి పరిపాలన సాగుతోందని తిరువూరు శాసనసభ్యులు కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. తిరువూరు మండలం కాకర్ల గ్రామంలో అభివృద్ధి పనులను గురువారం ఆయన ప్రారంభించారు. నూతనంగా రూ. 25 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని, రూ.18 లక్షలతో నిర్మించిన గ్రామీణ ఆరోగ్య కేంద్రాన్ని, పిఎసిఎస్ ఛైర్మన్ నవీన్ కుమార్ తండ్రి తాళ్లూరి కృష్ణారావు పేరుమీద స్వచ్ఛందంగా రూ. 7లక్షలతో ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్షణనిధి మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టిన నవరత్న పథకాలతో అన్ని తరగతుల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ శీలం నాగ నర్సిరెడ్డి, ఎంపీపీలు జి.భారతి, పీఎం వనజాక్షి, జెడ్పీటీసీ సభ్యు లు వై.రామచంద్రా రెడ్డి, బి.లోకేశ్వ రరెడ్డి, సర్పంచ్ తాళ్లూరి రాధ రుక్మిణీ, ఎంపీటీసీ తాళ్లూరి బేబీ దివ్య, పిఎసిఎస్ ఛైర్మన్లు సీతారామయ్య, జి.నారాయణరావు, గోపిరెడ్డి, తుమ్మ రు వెంకటేశ్వర రెడ్డి, ఎంపిడిఓ నాగేశ్వరరావు, తహశీ ల్దార్ సురేష్ బాబు, సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

నిందితులను అరెస్ట్ చేయకుంటే ఆమరణ దీక్ష

• మాజీ మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : టీడీపీ మైనార్టీ కార్యకర్తలపై జరిగిన దాడి కేసులో నిందితులను తక్షణం అరెస్ట్ చేయాలని లేనిపక్షంలో ఆమరణ దీక్షకు దిగుతానని మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర హెచ్చరించారు. నాలుగు రోజుల క్రితం మచిలీపట్నం ఇంగ్లీష్‌పాలెంలో సయ్యద్ బాజీ, చోటా బాబు అనే టిడిపి కార్యకర్తలపై వైసీపీ రౌడీమూకలు సూత్తులతో తల పగలగొట్టి హత్యా ప్రయత్నం చేస్తే నిందితులపై ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని దీన్ని బట్టి పోలీసుల పనితీరు ఏ విధంగా ఉందో అర్థం అవుతుందన్నారు. అధికార పార్టీ నాయకులకు తలొగ్గి న్యాయానికి తూట్లు పొడుస్తున్న పోలీసులు తీరును నిరసిస్తూ రవీంద్ర చిలకల పుడి పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా కు సిద్ధమవుతున్నరన్న సమాచారం అందుకున్న పోలీసులు పెద్ద సంఖ్యలో రవీంద్ర ఇంటిని చుట్టూ ముట్టారు. దీంతో రవీంద్ర ఆయన ఇంటి ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తుత్తి ఎఫ్ఐఆర్‌ను చూపించి ఇంకెంతకాలం మోసం చేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆ ఎఫ్ఐఆర్ కాపీని చించి నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎం వి.బాబా ప్రసాద్,పార్టీ నాయకులు ఇలియాస్ పాషా, పివి ఫణి కుమార్, గోకుల్ శివ, పలువురు మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న కొల్లు రవీంద్ర

కేక్ కట్ చేస్తున్న ప్రజాప్రతినిధులు

రాష్ట్రంలో జనరంజక పాలన : వైసిపి

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డి నేతత్వంలో జన రంజక పాలన సాగుతుందని వైయస్ ఆర్సీపీ ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో వైసిపి పాలనకు నాలుగేళ్ల కార్యక్రమం లో గురువారం జరిగింది. ప్రజా ప్రతినిధులు కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. గన్నవరం ఎంపీపీ అనగాని రవి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కరోనా వచ్చి దేశ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమైన సందర్భంలో కూడా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా ఆపలదేన్నారు. గన్నవరం జడ్పీటీసీ ఏ. ఎలిజబెత్ రాణి, వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ గన్నవరం మండలం అధ్యక్షులు పడమట సురేష్ , వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ గన్నవరం మండలం కన్వీనర్ నీలం ప్రవీణ్ కుమార్ (బాలు) , వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ గన్నవరం మండలం జెసిఎస్ కన్వీనర్ కైలే శివకుమార్ పాల్గొన్నారు

సమాజ సేవలో భాగస్వామ్యం కావడం అభినందనీయం

• కలెక్టర్ పి.రాజాబాబు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సమాజ సేవా కార్యక్రమాల్లో బ్యాంకులు భాగస్వామ్యం కావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు.గురువారం నగరంలోని కోర్టు రోడ్డులో గల ఐసిడిఎస్ కార్యాలయ ప్రాంగణంలో శిశు గహ నూతన భవనాన్ని జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, చిన్నారి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నడపబడుతున్న శిశు గహాలు ఆలనా పాలనా లేని అనాధ బాలబాలికలకు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయన్నారు. సంయుక్త కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఐ.డి.ఎఫ్.సి. ఫస్ట్ బ్యాంక్ ముందుకు వచ్చి 4 లక్షల రూపాయల వ్యయంతో శిశుగహ నూతన భవనాన్ని పునర్ నిర్మించడం ఎంతో అభినందనీయమన్నారు. అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న ఐసిడిఎస్ కార్యాలయం భవనాలను కూడా పూర్తి చేసేందుకు ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ అవసరమైన నిధులు సమకూర్చాలని కోరారు. అంతకుమునుపు సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్... ఐసిడిఎస్ కార్యాలయ ప్రాంగణంలో నూతన భవనాల నిర్మాణం అసంపూర్తిగా ఉందని వాటిని పూర్తి

చేయుటకు, చుట్టూ ప్రహరీ నిర్మాణానికి ఇంకా కొంత నిధులు అవసరం ఉందని కలెక్టర్ దష్టికి తీసుకువచ్చారు. దీంతో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ భవనాల పూర్తికి కూడా సహకరించి నిధులు అందజేయాలని బ్యాంకు అధికారులను కోరారు. ఐడిఎఫ్సి బ్యాంకు రాష్ట్ర అధిపతి వలివేటి శ్రీనివాస్ స్పందిస్తూ భవనాల నిర్మాణం పూర్తికి అవసరం అయిన ప్రతిపాదనలు పంపించిన పక్షంలో నిధులు సమకూరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి ఎస్.సువర్ణ ,ఆర్డిఓ ఐ. కిషోర్, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, జిల్లా మేనేజర్ కర్రీ సూరెడ్డి, తహసిల్దార్ సునీల్ బాబు, డిసిపిఓ జాన్సన్, సిడిపివోలు పద్మావతి, గ్లోరీ, న్యాయవాది శ్రీ గౌరీ, పలువురు అంగన్వాడి సూపర్వైజర్లు పాల్గొన్నారు.

.వలంటీర్లకు సత్కారం

ప్రజాశక్తి-గుడివాడ : పట్టణంలోని 22, 25, 26, 27, 28, 29 సచివాలయ పరిధిలోని వాలంటీర్లను గురువారం స్థానిక బేతవోలు ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మురళీకష్ణ, వైసిపి పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, వైకాపా నాయకలు అడపా పండు, రేమల్లి నీలాకాంత్ (పసి), తదితరులు, పాల్గొన్నారు.

ఫోన్ పేతో రూ.73 వేలు మాయం

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్లలో ఫోన్ పే చేస్తానని యువకుడు బట్టల షాపు యజమాని నుంచి రూ.73వేలు కాజేశాడు. స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో గల ఓ వస్త్ర దుకాణంలోకి గుర్తు తెలియని వ్యక్తి బట్టలు కొనుగోలుకు వచ్చాడు.15 లుంగీలు, 15 టవల్స్ ను కోనుగోలు చేశాడు. తన మామయ్య ఫోన్ పే చేస్తాడని యజమానికి చెప్పి ముందుగా తన సెల్ నుంచి ఒక రూపాయి పంపించమన్నాడు. ఫోన్ పే పై అవగాహన లేని యజమాని యువకుడకి ఫోన్ ఇవ్వగా. తన ఫోన్ కు రూ.73వేలు పంపించుకుని అక్కడ నుంచి పరారయ్యాడు. దీంతో బాధితుడు కంచికచర్ల పోలీసులను ఆశ్రయించాడు..

నివేశ స్థలాలు మంజూరు చేయాలని వినతి

ప్రజాశక్తి-చల్లపల్లి : నివేశ స్థలాలు మంజూరు చేయాలని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబుకు పలువురు విజ్ఞప్తి చేశారు. అర్హత లేని వారికి నివేశ స్థలాలు మంజూరు చేశారని ఆరోపించారు. నివేశ స్థలాల కోసం ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం చల్లపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారం చేశారు. సీఎం జగన్ పేదల ఆర్థిక ప్రగతికి కషి చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవేస స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల ఏఎంసీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, వైసీపీ మండల ఇంచార్జి ఇంకొల్లు శేషగిరి,

సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంఎల్ఎ

వైసీపీ సీనియర్ నాయకులు తుమ్మల వెంకటేశ్వరరావు, వక్కలగడ్డ, నడకుదురు సర్పంచులు వల్లూరు ఉమా, గొరిపర్తి సురేష్, మాజేరు, చల్లపల్లి సొసైటీ చైర్ పర్సన్స్ అర్జా శివశంకర్, పాగోలు నాగ సీతా రామారావు (ఫణి) పాల్గొన్నారు.

యాత్రికులకు మెరుగైన సేవలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : దేవాలయానికి వచ్చే యాత్రికు లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి ధర్మకర్తల మండలి అధ్యక్షులు పసుపులేటి రాధా సుబ్రహ్మణ్యేశ్వరరావు కోరారు. గురువారం జరిగిన ధర్మకర్తల మండలి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉదయాస్తమాన సప్త సేవ, ఘాట్ రోడ్డులో నందు విఖసన మహర్షి, భరద్వాజ మహర్షి విగ్రహాల ప్రతిష్ట చేయటం, నిత్యసేవల రేట్లు పెంపుదల చేసి యాత్రికులకు సౌకర్యాలు, నూతనంగా సప్త ప్రదక్షిణ సేవ ఏర్పాటు, ప్రసాదం తయారీ కేంద్రం, విక్రయ కేంద్రం ఏర్పాటు,కొండ క్రింద ఉన్న బాలాజీ సత్రంలో ఆఫీసు భవనం, విఐపి లాంగ్ ఏర్పాటు చేయటం, వివిధ దుకాణాలకు వేలంపాటు నిర్వహించాలని తదితర అంశాలపై తీర్మానించారు. సహాయకమిషనర్, కార్యనిర్వహణాధికారి ఎం.కే.టి.ఎన్ వరప్రసాద్, ధర్మకర్తల మండలి సభ్యులు పసగంటి శ్రీనివాసరావు, గడ్డం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చల్లటి మజ్జిగ పంపిణీ నిర్వహించారు. గురువారం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్లో శ్రీ జల లక్ష్మి బోర్వెల్స్ ప్రతినిధి అల్లి అర్జున్ రావు సహకారంతో బాటసారిలకు ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెనుమల్లి చంద్ర మౌళి, సంఘ పెద్ద నిధులు మెడికల శ్రీనివాసరావు, చెరుకుపల్లి నాగ రాజు, బొట్ల వీరభద్రం, కర్నాటి రోహిణి, గోశిక శ్రీను, రెబ్బ నరసింహారావు, పెనుమల్లి రాంబాబు, మెడికల సాయి, అల్లి రవిచంద్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల్లో సృజనకు పదును పెడితే అద్భుతాలు

ప్రజాశక్తి -గన్నవరం (ఉంగుటూరు) : పిల్లల్లో సజనకు పదును పెడితే అద్భుతాలు సష్టిస్తారని వీరవల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ వ్యాయామ ఉపాధ్యా యురాలు, వత్తి శిక్షకులు ఎం. క్రాంతి పేర్కొన్నారు. ఉంగుటూరు

గ్రంథాల యంలో నెల రోజులుగా జరుగుతున్న వేసవి శిక్షణ తరగతులు గురువారంతో 24 రోజులకు చేరాయి. పిల్లలకు పుస్తకాలు చదవడం, చక్కగా రాయడం, పనికిరాని వస్తువులతో ఆకర్షణియమైనా బొమ్మలు తయారు చేయడం, కథలు చెప్పడం, ఆటలు ఆడడం వంటి వాటిల్లో శిక్షణ ఇవ్వడం జరిగిందని క్రాంతి తెలిపారు. చిన్నపిల్లలను ఒక చోటికి చేర్చి వారిలో దాగి ఉన్న సజనాత్మక శక్తిని మాటలు, పాటలు చేతల ద్వారా వెలికి తీయడానికి విశేష కషి చేసినట్లు వివరించారు. పిల్లలు తయారు చేసిన బొమ్మలు ఎంతో ఆకర్షణీయంగా ఉండి అందరిని ఆకట్టుకున్నాయని చెప్పారు. గ్రంథాలయ అధికారి, గ్రామ పెద్దల సహకారంతో వేసవి శిక్షణ శిబిరం విజయవంతం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-గన్నవరం : గ్రామీణ క్రీడాకారులలో ఉన్న క్రీడ ప్రతిభను వెలిగి తీయడానికి ప్రభుత్వంతో పాటు ప్రతిఒక్కరు ముందుకురావాలని పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారధి పేర్కొన్నారు. స్థానిక ఆంజనేయ స్వామి గుడి సమీపంలో గొంది పరంధామయ్య సపోటా తోట వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రాయల్ క్రికెట్ ఎరినా గ్రౌండ్ ను బుధవారం రాత్రి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్థసారధి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్, పుట్ బాల్ శిక్షణ గ్రౌండ్ ను అందుబాటులోకి తీసుకు వచ్చిన నేరుసు సతీష్‌ను అభినందించారు. ఈ ప్రాంతంలోని ఔత్సాహిక క్రీడాకారులు ఈ గ్రౌండ్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్, ఎంపీపీ అనగాని రవి, జెడ్పీటీసీ ఎలిజబెత్ రాణి, కంకిపాడు జడ్పిటిసి బాకీబాబు. వైయస్ఆర్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య పాల్గొన్నారు.

వేసవి శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక షా గులాబ్ చంద్ ప్రథమ శ్రేణి గుడివాడ శాఖా గ్రంథాలయంలో గురువారం వేసవి శిక్షణ తరగతులలో భాగంగా పిల్లలకు వంగిపురపు వీర రాఘవాచారి, మోకా మాధవరావులు పద్యాలు, పాటలు నేర్పించారు. అనంతరం వీర రాఘవాచారి రచించిన నీతి పద్య రత్నావళి శతకంను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డి.అర్.బి ప్రసాద్, గ్రంథాలయ సిబ్బంది పి.శాంతి, వి.సునిత పాల్గొన్నారు.

పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి : నిరుపేద కుటుంబాలకు గత ప్రభుత్వాలు పంచిన ఇళ్ల స్థలాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హక్కు కల్పించారని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. గురువారం సాయంత్రం చల్లపల్లి పడమర వైపు జగనన్న సంపూర్ణ గృహ హక్కు లబ్ధిదారులకు వన్ టైమ్ సెటిల్మెంట్ ధవీకరణ పత్రాలు, పట్టాలు అందచేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కే.గోపాలకష్ణ, ఇంచార్జి ఎంపీడీఓ అరుణకుమారి, పంచాయతీ ఈఓ సుకుమార్, గ్రామ సచివాలయ కార్యదర్శి తిరువీధుల రాజశేఖర్, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-భవానీపురం

స్థానిక భవానీపురంలోని ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్డులోని ఆర్.కె. పబ్లిక్ స్కూల్ రోడ్డులో నూతనంగా భవిత్ స్పెషల్ నీడ్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను గురువారం సమతా సైనిక్‌దళ్ రాష్ట్ర అధ్యక్షులు పాలేటి మహేశ్వరావు, జై భీమ్ భారత్ పార్టీ వ్యవస్థాపకులు జడ శ్రావణ్ కుమార్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులైన వారి శిక్షణ కోసం భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్‌ను భవానిపురంలో ఏర్పాటు చేయడం శుభపరిణామని కొనియాడారు. సాధారణ పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పాలంటేనే ఎంతో కష్టంగా మారిందని, అటువంటి పరిస్థితుల్లో మానసికంగా బలహీనంగా ఉండే విభిన్న ప్రతిభావంతులైన వారికి శిక్షణ ఇవ్వడం ఎంతో ఓర్పుతో కూడుకున్న విషయమని అన్నారు. విభిన్న ప్రతిభా వంతులైన వారికి శిక్షణ ఇచ్చి సాధారణ పిల్లలుగా వారిని సమాజంలో తీర్చిదిద్దడం గొప్ప విషయమన్నారు. భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ జె. సునీత, జె.ప్రసాద్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులైన వారికి సేవ చేయాలనే సదుద్దేశంతో ఈ సెంటర్ ఏర్పాటు చేశామని చెప్పారు. విజయవాడ భవానీపురం, ఇబ్రహీంపట్నం, కొండపల్లి, చిట్టినగర్, వన్‌టౌన్ ప్రాంతంలో ఇప్పటి వరకు ఇటువంటి సెంటర్ లేదని, అటువంటి వారు నగరంలో సుదూర ప్రాంతాల్లో ఉన్న సెంటర్‌లకు వెళ్లేందుకు చాలా మంది ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ సెంటర్‌లో స్పీచ్ థెరపీ, స్పెషల్ ఎడ్యుకేషన్, ఫిజియో థెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, బిహేవియర్ థెరిపీ, సెన్సరీ థెరపీ, విజన్ థెరపీ వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సెంటర్‌లో దశాబ్దాలుగా విభిన్న ప్రతిభావంతులకు సేవలు అందిస్తున్న అనుభవం కలిగిన టీచింగ్ ఫ్యాకల్టీ ఉన్నారని తెలిపారు. సెంటర్ సేవల వివరాల కోసం ప్రిన్సిపాల్ జె.సునీత 9985951397 ఫోన్ నంబర్ సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవిత్ సెంటర్ సిబ్బంది, విభిన్న ప్రతిభావంతులైన పిల్లల తల్లిదండ్రులు, టీవీ5 బ్యూరో చీఫ్ పావులూరి రమేష్ బాబు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న అతిథులు

నిరాహార దీక్షలకు అనుమతివ్వాలి : నాగరాజన్

ప్రజాశక్తి-వన్‌టౌన్: నెల రోజుల పాటు తాను చేయనున్న రిలే నిరాహార దీక్షలకు అనుమతి ఇవ్వకుంటే తాను శుక్రవారం నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గాంధీ నాగరాజన్ ప్రకటించారు. గురువారం ఊర్మిళానగర్‌లోని ట్రస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం గాంధీనగర్‌లోని ధర్నాచౌక్‌లో రిలే నిరాహారదీక్షలు చేశానని చెప్పారు. తాను నెలరోజుల పాటు రిలే దీక్షలకు అనుమతి కోరితే కేవలం నాలుగు రోజులకు మాత్రమే అనుమతి ఇచ్చారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గాంధీయిజమా లేక రౌడీయిజమా అనేది ప్రజలు తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. రౌడీయిజం నశించేందుకు గాంధీయిజం, అంబేద్కరిజం నేడు సమాజానికి ఎంతో అవసరమని ఆయన అన్నారు. సమాజంలోని చెడు ధోరణులను ఎదుర్కోకపోతే భవిష్యత్ అంధకారమేనని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో సంపూర్ణ మద్యనిషేధాన్ని అమలు చేయడం, మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, దర్యాప్తు సంస్థలకు స్వయంప్రతిపత్తి వంటివి నేటి పరిస్థితుల్లో ఎంతో అవసరమైనవని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యురాలు బంగారు భారతి తదితరులు పాల్గొన్నారు.

బాలాజీనగర్‌లో రోడ్లు ప్రారంభం

ప్రజాశక్తి-భవానీపురం: స్థానిక 45వ డివిజన్ బాలాజీ నగర్ నందు సుమారు 36 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన రోడ్లను గురువారం పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నగర పాలక సంస్థ నిధులతో ఈ రోడ్లు వేయడం జరిగిందన్నారు.నగర వ్యాప్తంగా రోడ్లు అన్ని అభివద్ధి పరుస్తునట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ మైలవరపు మాధురీ లావణ్య, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మైలవరపు కష్ణ,ముత్తా వాసు, బైపినేని కోటేశ్వరరావు,బోర మల్లేశ్వర రెడ్డి ,ముత్యాల రాంబాబు , పీతల నాగు, సిహెచ్.లక్ష్మణ,డి రాము,గుండు శ్రీను,డాక్టర్ రత్నమాచారి,జి. రామయ్య,గుండు లక్ష్మి,పి.కోటేశ్వరి, ఆర్. కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

దీవెన ఫౌండేషన్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-వన్‌టౌన్: కేఎల్‌రావు నగర్‌కు చెందిన గొంగటి సుదర్శనరావు చెప్పులు కుడుతూ జీవనం సాగిస్తున్నారు. తన కుమార్తె సంధ్య పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సహాయం కోసం దీవెన ఫౌండేషన్ వారిని ఆశ్రయించారు. దీంతో గురువారం దీవెన ఫౌండేషన్, విజయవాడ నగర పోలీసుల వారి సహకారంతో రూ.10 వేలు విద్యార్థిని కళాశాల చదువు నిమిత్తం సంబంధిత కుటుంబ సభ్యులకు అందజేసి దాతృత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు టూ టౌన్ ఎస్ఐ షబ్బీర్, ఏఎస్ఐ బాబాజీ, కానిస్టేబుల్ గోపరాజు, దీవెనా ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యుడు నాగరాజు ఈ సందర్భంగా తెలిపారు.

ఆరుగురు దుర్గగుడి ఉద్యోగుల బదిలీ

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ఇంద్రకీలాద్రి దుర్గగుడిలో విధులు నిర్వహిస్తున్న ఆరుగురు ఉద్యోగులను రాష్ట్రంలోని వివిధ దేవాలయాలకు బదిలీ చేస్తూ దేవాదాయ శాఖ అధికారులు గురువారం ఆదేశాలు జారీచేశారు. దుర్గగుడికి చెందిన ఎన్.వి. లక్ష్మిప్రసన్న, ఎన్. రమేష్ బాబును సింహాచలంలోని శ్రీ వారహలక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానంకు, పి. శిరీషను అన్నవరంలోని శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంకు, జె.కామేశ్వరి, కె.బలరామకృష్ణ, ఎంఎస్ఆర్‌కె ప్రసాద్‌ను ద్వారకా తిరుమలలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంకు బదిలీ చేశారు.

పోతిన మహేష్ తీరుపై గయాజుద్దీన్ మండిపాటు

ప్రజాశక్తి-భవానీపురం

స్థానిక 40వ డివిజన్లో జనసేన పార్టీ కార్యక్రమాలను ఆ డివిజన్ జనసేన అధ్యక్షుడినైన తనకు తెలియకుండా జనసేన నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ చేయడం సరైనది కాదని 40వ డివిజన్ జనసేన అధ్యక్షుడు షేక్ గయాజుద్దీన్ (ఐజా) విమర్శించారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని నెలల నుంచి పోతిన మహేష్ 40వ డివిజన్లో తనకు తెలియజేయకుండా జనసేన పార్టీ తరపున కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఒంటెద్దు పోకడతో వ్యవహరిస్తూ పార్టీని ప్రజలకు దూరం చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. అంతేగాక పార్టీ నాయకుల మధ్య బేదాభిప్రాయాలు వచ్చే విధంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. నేడు కూడా జనసేన ఫ్లెక్సీ ఏర్పాటు విషయంలో తనకు తెలియ చేయకుండా మహేష్, ఆయన అనుచరులు వ్యవహరిస్తున్న తీరు దారుణమని విమర్శించారు. తన పట్ల తీవ్ర వ్యతిరేకతతో వ్యవహరిస్తున్న పోతిన మహేష్ వ్యవహారాన్ని పార్టీ అధినాయకత్వం దష్టికి తీసుకెళ్తామని గయాజుద్దీన్ చెప్పారు. గతంలో కూడా పార్టీ సభ్యత నమోదు విషయంలో కూడా మహేష్ ఇలానే ఒంటెద్దు పోకడతో వ్యవహరిస్తూ, కలుపుకోకుండా పార్టీ వ్యవహారాలు నిర్వహించటం ఏమిటని గయాజుద్దీన్ ప్రశ్నించారు. తనకు సమాచారం ఇవ్వకుండా ఈ డివిజన్లో కార్యక్రమాలను నిర్వహించడం ఏమాత్రం సరికాదని గయాజుద్దీన్ ఘాటుగా విమర్శించారు. ఇకనైనా ఇటువంటి వ్యవహారాలకు మహేష్ స్వస్తి పలకాలని ఆయన డిమాండ్ చేశారు. తన పట్ల మహేష్ వ్యవహరిస్తున్న వైఖరిని పార్టీ అధినాయకుల దష్టికి గతంలోనే తీసుకెళ్లడం జరిగిందని ఆయన చెప్పారు. మళ్ళీ కొంతకాలం తర్వాత ఇటువంటి చర్యలకు పోతిన మహేష్ పాల్పడడం సమంజసంగా లేదని, ఈ విషయాన్ని సైతం పార్టీ అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్తామని గయాజుద్దీన్ చెప్పారు.

స్థలాల సందర్శనకు బస్సుల ఏర్పాటు

ప్రజాశక్తి-వన్‌టౌన్: జగనన్న హౌసింగ్ కాలనీ ఇళ్ల పట్టాల పంపిణి కార్యక్రమంలో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ వారి ఆధ్వర్యంలో లబ్దిదారులకు లేఅవుట్ వద్దకు తీసుకువెళ్లి పట్టాలు పంపిణి చేయుటకు గాను ఏర్పాటు చేసిన బస్సులను గురువారం విజయవాడ పశ్చిమ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు జెండావూపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు , నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుంద్కర్, పలువురు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

జనసేన బ్యానర్ల తొలగింపు సరికాదు : పోతిన

ప్రజాశక్తి-భవానీపురం: జనసేన పార్టీ బ్యానర్లను అక్రమంగా తొలగిస్తే సహించేదిలేదని జనసేన నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ అన్నారు. గురువారం ఒక ప్రకటన చేస్తూ చట్టం ఎవరికీ చుట్టం కాదని, అధికార వైఎస్ఆర్సిపి పార్టీ ఏర్పాటు చేసిన బ్యానర్లు ఉంచుతూ కావాలనే జనసేన పార్టీ నాయకులు వేసినటువంటి బ్యానర్లు కేవలం రెండు గంటల వ్యవధిలోనే అధికారులు తొలగించడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కావాలనే ప్రజల మధ్య ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టాలనే ఉద్దేశంతోనే ఇష్టానుసారం బ్యానర్లు వేస్తున్నారన్నారు. దమ్ముంటే వైయస్సార్సీపి బ్యానర్లు పక్కనే జనసేన బ్యానర్లు ఉంచండి, మా బ్యానర్లు తొలగించే సమయంలో మమ్మల్ని పిలవండి,అప్పుడు ఏం జరుగుతుందో చూడండి అంటూ హెచ్చరించారు. పదేపదే మేము ఏర్పాటు చేసిన బ్యానర్లను తొలగిస్తే ఈసారి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. విజయవాడ మున్సిపల్ కమిషనర్‌కి ఒకటే విన్నవించుకుంటున్నా, విజయవాడ నగరంలో వైసీపీ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన బ్యానర్లు తొలగించాలి,ఎటువంటి సంఘటనలు జరిగిన దానికి మీరే బాధ్యత వహించాలి. తమ సహనాన్ని ఓర్పుని పరీక్షించాలని చూస్తే ఊరుకునేది లేదు. మీరు మా బ్యానర్లు తొలగిస్తే మళ్లీ మళ్లీ ఏర్పాటు చేస్తాం.రాష్ట్ర ప్రజలకు మీరు చేసిన అక్రమాలను తెలుసుకునే విధంగా ప్రజలకు అవగాహన కలిగిస్తామని మహేష్ పేర్కొన్నారు.

3న డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి-వన్‌టౌన్

ప్రయాణికుల సూచనలు, సలహాల కోసం డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విద్యాధరపురం డిపో అధికారులు తెలిపారు. విద్యాధరపురం డిపో పరిధిలో సిటీ బస్సుల నిర్వహణపై ప్రయాణికుల సూచనలు, సలహాలు, సమస్యలపై ఈనెల 3న ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు 9959225458 నంబరుకు ఫోన్ చేసి సమస్యలు, సూచనలు, ఫిర్యాదులను తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

జాకీర్ హుస్సేన్ విద్యార్థినికి కాంస్యం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

ఖేలో ఇండియా విశ్వవిద్యాలయ క్రీడలలో కాంస్య పతకాన్ని తమ కళాశాల విద్యార్థిని కైవసం చేసుకున్నట్లు డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ మహాభాషా తెలిపారు. ఢిల్లీలోని గౌతమబుద్ధ యూనివర్సిటీలో మే 28 నుండి జూన్ 3వరకు నిర్వహించబడుతున్న ఖేలో ఇండియా విశ్వవిద్యాలయ క్రీడలలో భాగంగా మే31న జరిగిన మహిళల 59 కేజీల వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో తమ కళాశాలకు చెందిన ఫస్ట్‌బికాం విద్యార్థినీ లీజా ఖంజా కాంస్య పతకం సాధించిందన్నారు. విద్యార్థులను కేవలం తరగతి గదులకే పరిమితం చేయకుండా వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి ఆయా రంగాల్లో వారిని తీర్చిదిద్దడంలో జాకీర్ హుస్సేన్ కళాశాల ఎప్పుడు ముందుంటుందని తెలియజేశారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ హమీద్ ఖాన్ ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం అధికారులు మస్తాన్‌వలీ జాఫర్ సాదిక్ నాగుల్‌మీరా అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

గృహ నిర్మాణ లక్ష్యాలను సాధించాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలైన గృహ నిర్మాణం, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణం వంటి కార్యక్రమాల్లో నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి గురువారం జిల్లా కలెక్టర్లతో అమరావతి సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జగనన్నకు చెబుదాం, రీ సర్వే, గృహ నిర్మాణం తదితర అంశాలపై సమీక్షించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ ఆయా అంశాల్లో జిల్లా ప్రగతి సీఎస్ కు వివరించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం క్రింద 1902 కాల్ సెంటర్ కు వచ్చిన గ్రీవెన్స్ ఇప్పటిదాకా జిల్లాకు చెందినవి1276 గ్రీవెన్స్ రాగా

వాటిలో 692 గ్రీవెన్స్ పరిష్కరించామన్నారు. మిగతావి సత్వర పరిష్కార చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాకు సంబంధించి ఎక్కువగా రెవెన్యూ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, విద్యుత్ శాఖలకు సంబంధించి వస్తున్నాయన్నారు. వివిధ ప్రభుత్వ పథకాల అమలులో వస్తున్న గ్రీవెన్స్ విశ్లేషించి ప్రజల సంతృప్తి స్థాయి పెరిగే విధంగా కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాలో రిసర్వే పూర్తయిన గ్రామాల్లో భూ హక్కుపత్రాల పంపిణీకి సంబంధించి జిల్లాకు 38,675 భూహక్కుపత్రాలు వచ్చాయన్నారు. వీటిలో 98 శాతానికి పైగా పంపిణీ చేశామన్నారు. జిల్లాలో గృహ నిర్మాణ ప్రగతికి సంబంధించి జిల్లాలో గత రెండు వారాలకు వివిధ నిర్మాణ దశల్లో ఉన్న గృహాలు పై స్థాయి నిర్మాణ దశలకు (స్టేజ్ కన్వర్షన్) చేరాలని నిర్ణయించిన లక్ష్యం 8,782 అయ్యిందన్నారు. 63 శాతం లక్ష్యసాధన జరిగిందన్నారు. నిర్మాణాలు పూర్తయిన 15,324 గృహాల్లో 98 శాతం గృహాలకు నీటి సౌకర్యం, 99 శాతం గృహాలకు విద్యుత్ సౌకర్యం కల్పించి మంచి ప్రగతి సాధించినట్లు తెలిపారు. పి ఎం ఏ వై గ్రామీణ్ క్రింద గడిచిన రెండు వారాలకు నిర్దేశించిన లక్ష్యం అధిగమించి గృహ నిర్మాణంలో మంచి ప్రగతి సాధించి మొదటి స్థానంలో నిలిచిందన్నారు.ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణ ప్రగతికి సంబంధించి చేపట్టిన 299 సచివాలయ భవనాలకు గాను 164 పూర్తయ్యాయని, 181 రైతు భరోసా కేంద్రాల భవన నిర్మాణాలకు గాను 93 భవనాలు పూర్తయ్యాయన్నారు. చేపట్టిన 132 హెల్త్ క్లినిక్ భవనాలకు గాను 63 పూర్తయ్యాయనఆనరు. మిగతావి వివిధ నిర్మాణ దశలో ఉన్నట్లు తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్లో పీడీ డ్వామా, హౌసింగ్ పీడీ జీవీ సూర్యనారాయణ, డిపిఒ నాగేశ్వర నాయక్, డి ఆర్ డి ఎ పి డి పిఎస్ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల

వేసవికాలంలో విద్యార్థులు కాలాన్ని వథా చేసుకోకుండా గ్రంథాలయాలకు వెళ్లి గ్రంథాలను చదవటం ద్వారా మరింత విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునని అగినపర్రు

అగినపర్రులో

గ్రంథాలయశాఖ అధికారిణి బొబ్బా లావణ్య అన్నారు. పమిడిముక్కల మండలంలోని మేడూరు, పెనుమత్స, గురజాడ, కపిలేశ్వరపురం, పమిడిముక్కల శాఖా గ్రంథాలయాల్లో గత కొన్నిరోజులుగా వేసవి విజ్ఞాన శిబిరాలు కొనసాగిన విషయం తెలిసిందే. అగినపర్రు గ్రంథాలయంలో గురువారం విద్యార్థులతో పుస్తకాలు చదివించారు. గాంధీ, నెహ్రూ, అల్లూరి సీతారామరాజు వంటి త్యాగమూర్తుల జీవిత చరిత్రలను చదవటం వల్ల ఎంతో విజ్ఞానం పెరుగుతుందన్నారు. గ్రంథాలయాలకు తరచూ వెళ్లటం ద్వారా పరిసరాల విజ్ఞానంతోపాటుగా ప్రాపంచిక అన్ని విషయాలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రంథాలయాలకు చెందిన అధికారులు శ్రీనివాసరావు, సుబ్బారావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత
కృష్ణాపురం సర్పంచ్ బలుసులమ్మ

ప్రజాశక్తి-పమిడిముక్కల

నిరంతరం గ్రామ పంచాయతీ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నానని పమిడిముక్కల మండలం కృష్ణాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ వీరంకి

బలుసులమ్మ చెప్పారు. ఆమె ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజల సంక్షేమం కోసం నవరత్న పథకాలను ప్రవేశపెట్టి ఎంతో పారదర్శకంగా అమలు చేస్తున్నారన్నారు. పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్కుమార్, మండల ప్రజాప్రతినిధులు, అధికారుల ఆశీస్సులతో గ్రామాభివృద్ధికి పాటుపడుతున్నానని చెప్పారు. గ్రామంలోని ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కృష్ణాపురం గ్రామంలో రైతు భరోసా కేంద్రం నిర్మాణానికి కృషిచేస్తున్నామన్నారు. వేసవికాలంలో తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకున్నామన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా పర్యవేక్షిస్తున్నామన్నారు. నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. జగనన్న కాలనీలో గృహాలు నిర్మాణానికి నారాయణపురం గ్రామం వద్ద రోడ్లు, విద్యుత్ సదుపాయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామ ప్రజల సమస్యలపై స్పందిస్తూ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కోసం పనిచేస్తున్నానన్నారు.

టిడిపికి వెంకట్రావు దంపతుల రాజీనామా

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

స్థానిక 9 వ వార్డు మాజీ కౌన్సిలర్ కొట్టె వెంకట్రావ్ గురువారం తెలుగుదేశం పార్టీ క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేశారు. తనతో పాటు గత కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ అభ్యర్థినిగా పోటీ చేసిన ఆయన సతీమణి జయలక్ష్మి కూడా టీడీపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. స్థానిక నాయకత్వం పట్ల తీవ్ర

అసంతృప్తితో ఉన్న వెంకట్రావ్, ఆయన సతీమణి పార్టీ సభ్యత్వాలకు రాజీనామా చేసి ఆ లేఖను టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కె.అచ్చెన్నాయుడుకు పంపారు.

రెజ్లర్లకు అంగన్వాడీ ఉద్యోగుల మద్దతు

ప్రజాశక్తి-అవనిగడ్డ

భారత కీర్తి పతాకాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎగురవేసిన మహిళా మల్లయోధులపై కేంద్రమంత్రి బ్రిజ్ భూషణ్ సాగిస్తున్న లైంగిక దాడులకు నిరసనగా మహిళా మల్ల యోధులు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తుండగా వారిని పోలీసులు అమానుషంగా దాడి చేసే అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సిఐటియు ఇచ్చిన పిలుపుమేరకు గురువారం అవనిగడ్డ ఐసిడిఎస్ ఆధ్వర్యంలోని అంగన్వాడీ కార్యకర్తలు నిరసన ప్రదర్శన చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటపల్లి రవి ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు కేంద్రమంత్రి చర్యలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం మహిళ మల్లయోధుల పట్ల అనుసరిస్తున్న కఠిన వైఖరికి నిరసనగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు అన్నపరెడ్డి నాగమణి, రేపల్లె లలిత కుమారి, కడవకొల్లు నాగమణి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులు

శిబిరం ముగింపులో విద్యార్థులను అభినందిస్తున్న ఎంపిపి, జెడ్పీటీసీ

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి : ఎంపిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని అవనిగడ్డ ఎంపీపీ తుంగల సుమతి దేవి సూచించారు. జిల్లా క్రీడా ప్రాధికారిక సంస్థ చల్లపల్లి సబ్ జోన్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో మే ఒకటో తేదీ నుండి 31వ తేదీ వరకు నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ శిబిరం ముగింపు సమావేశం గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీపీ సుమతీదేవి మాట్లాడారు. చిన్ననాటి నుండి క్రీడల్లో శిక్షణ పొందడం ద్వారా ఉన్నతమైన క్రీడాకారులుగా ఎదగడానికి ఉపయోగపడుతుందన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు సెలవుల్లో విద్యార్థులు ఇతర వ్యాపకాలకు మళ్లకుండా వారికి క్రీడల్లో శిక్షణ ఇవ్వడం మంచి పరిణామమన్నారు. ఏటేటా ఇలాంటి శిక్షణ అవనిగడ్డలో నిర్వహించడం ఉత్తమ క్రీడాకారులను తయారు చేయడానికి దోహదపడుతుందన్నారు. అథ్లెటిక్స్, సాఫ్ట్బాల్, ఫుట్బాల్, చెస్ వంటి క్రీడల్లో శిక్షణా శిబిరం కొనసాగటం, సుమారు ప్రతిరోజూ 70 మంది విద్యార్థులు శిక్షణకు హాజరవ్వటం అభినందనీయమని జెడ్పీటీసీ సభ్యులు చింతలపూడి లక్ష్మీనారాయణ సంతోషం వ్యక్తం చేశారు. మండల క్రీడా సంస్థ కన్వీనర్ జి ఎన్ బి గోపాల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కోసూరి పూర్ణచంద్రరావు, గరికపాటి మారుతి, ట్రెజరర్ మునగాల ఉదయ్ కుమార్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం మాజీ అధ్యక్షులు మత్తి హరగోపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లను అతిథుల చేతులమీదుగా అందజేశారు.

ఏమి సాధించారని విజయోత్సవ ర్యాలీలు : టిడిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో ఏమి అభివృద్ధి చేశారని విజయోత్సవ ర్యాలీలు నిర్వహిస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు నిలదీశారు. గురువారం అవనిగడ్డ టిడిపి కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలో నాలుగేళ్లుగా ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజలకు మొహం చూపించడానికి సిగ్గు అనిపించడం లేదా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కూడా మాట తప్పి మడం తిప్పారన్నారు. నాలుగేళ్లలో ఏదైనా అభివృద్ధి జరిగింది అంటే అది కేవలం వైసీపీ నాయకుల మట్టి, ఇసుక అక్రమ రవాణా మాత్రమేనని దుయ్యబట్టారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి మినహా వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. అభివద్ధి విషయంలో బహిరంగ చర్చకు సిద్ధమని ప్రకటించారు. వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి రూ.35 కోట్లతో అవనిగడ్డ-కోడూరు రహదారి నిర్మిస్తున్నామంటూ ప్రచారం చేసినా ఆచరణలో జరగలేదన్నారు. మరమ్మత్తుల పేరుతో మాత్రం కోట్ల రూపాయలు దుర్వినియోగం చేస్తూ వైసిపి నాయకులు జేబులు నింపుకుంటున్నారని ఎద్దేవా చేశారు.ఎమ్మెల్యే రమేష్ బాబు త్వరలోనే రోడ్డు నిర్మాణం చేపడుతున్నామంటూ కబుర్లు చెబుతూ కాలాన్ని వెళ్లదీస్తున్నారన్నారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, నాయకులు బండే రాఘవ, ఘంటసాల రాజమోహనరావు, పులిగడ్డ నాంచారయ్య, యలవర్తి చిన్న, లింగం బాబూరావు, బర్మా శ్రీనివాసరావు, కొండవీటి పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

సంతకాల సేకరణ

ప్రజాశక్తి - విజయవాడ : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పరిరక్షణ, బిల్డింగ్ మెటీరియల్ ధరలు తగ్గించి నిర్మాణ కార్మికుల ఆదుకోవాలని కోరుతూ గురువారం కష్ణాజిల్లా బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ మేరకు రాణిగారి తోటలో సంతకాల సేకరణ జరిగింది. ఈ కార్యక్రమంలో విజయవాడ తూర్పు నగర అధ్య క్షులు వి.బి. రాజు, బాబు, నదీమ్, మార్బుల్ వర్క ర్లు పాల్గొన్నారు.

సుందరయ్య వర్ధంతి సందర్భంగా మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ : మధురానగర్ 29, 31వ డివిజన్లో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి గౌతమ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసాద్ పూలదండ వేసి నివాళు లర్పించారు. అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ సుందరయ్య నిరాడంబరత జీవితం, ఆయన చేసిన త్యాగాలు, అసెంబ్లీలో చేసిన ప్రసంగాల గురించి వివరించారు. అనంతరంభవన నిర్మాణ కార్మికులు, మేస్త్రిలు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మధురానగర్ కమిటీ కోశాధికారి కోటేశ్వరరావు, యూనియన్ అధ్యక్షులు బి శ్రీనివాస్ రావు, ఎం పురుషోత్తం, బి చిన్న, సత్యవతి, మధురానగర్ ఇన్చార్జి కష్ణమూర్తి పాల్గొన్నారు.

గ్రూప్ -1 పరీక్షలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఏపిపిఎస్‌సి గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పరీక్ష కేంద్రాలను సిద్ధం చేయాలని డిఆర్‌వో కె. మోహన్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఈనెల 3 నుండి 10వ తేదీ వరకు నిర్వహించే ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై గురువారం ఆయన నగరంలోని కలెక్టరేట్‌లోని తన చాంబర్లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్‌కుమార్ మాట్లాడుతూ డిస్క్రిప్టివ్ ఆఫ్‌లైన్ విధానంలో నిర్వహించే గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలకు 1307 మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు. నగరంలోని కెబిఎన్ కళాశాలలో 301 మంది, పొట్టి శ్రీరాములు చదలవాడి మల్లిఖార్జునరావు ఇంజనీరింగ్ కళాశాలలో 1006 మంది పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఈసమావేశంలో ఏపిపిఎస్‌సి డిప్యూటి సెక్రటరీ అపరంజిని, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి యం. రుక్మాందగయ్య, జిల్లా యువజన సంక్షేమ అధికారి యు.శ్రీనివాసరావు, జిల్లా ఉపాధికల్పన అధికారి పి.వి రమేష్ పాల్గొన్నారు.

మిషన్ క్లీన్ కృష్ణాపై సమీక్ష

ప్రజాశక్తి - విజయవాడ : మిషన్ క్లీన్ కష్ణ గోదావరి కాల్వల్లో భాగంగా విజయవాడ నగరంలోని మూడు కాల్వల ప్రక్షాళనకు నగరపాలక సంస్థ పనులను ప్రారంభించిందని విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. హనుమాన్ పేట వెహికల్ డిపో సమీపంలో కెనాల్ బండ్‌ను ఆయన గురువారం పరిశీలించారు.

దస్తావేజులు పోయినవి

కృష్ణాజిల్లా, గూడూరు మండలం, మాకులవారిపాలెం తరకటూరుకు చెందిన అంగడాల శ్రీనివాసరావు తండ్రి నాగేశ్వరరావు అను నేను బ్యాంక్ రుణం కోసం నా పొలానికి సంబంధించిన దస్తావేజులు పుచ్చుకొని ది.30-5-2023 తేదీన అనగా మంగళవారం ద్విచక్ర వాహనంపై నిడుమోలు నుండి కూచిపూడి వెళు తుండగా మార్గమధ్యంలో పడిపోయినవి. దస్తావేజు నెంబర్లు 2484/1990, 1424/1993. కాబట్టి దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు అందజేయ గలరని కోరుతున్నాము.

ఇట్లు
అంగడాల శ్రీనివాసరావు,
తండ్రి : నాగేశ్వరరావు,
మాకులవారిపాలెం తరకటూరు,
డోర్ నెం. 5-217,
గూడూరు మండలం,
సెల్ : 8463960745.

మొదటి పేజీ తరువాయి

కాల్వల మరమ్మతులు జరిగేనా?

ముందస్తుగానే మరమ్మతులు చేపడతామని ప్రభుత్వం చెప్పినా నేటి వరకు అమలుకు నోచుకోలేదు. కొద్దిరోజుల్లోనే ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతుంది. సాగునీరు విడుదల చేయాలంటే జిల్లా సాగునీటి సలహామండలి సమావేశాన్ని నిర్వహించాలి. ఈ సమావేశం ఎప్పుడనేది ఇంకా ఖరారు కాలేదు. అధికారులు, పాలకులు కష్ణా డెల్టాకు సాగునీటిని ఎప్పుడు విడుదల చేస్తారనే అంశంపై సూత్రప్రాయంగానైనా చెప్పడంలేదు. కాల్వలకు సాగునీటిని విడుదల చేసే తేదీ, రుతుపవనాల రాకపై ఖరీఫ్ సీజన్ ఆధారపడి ఉంటుంది. గతేడాది కష్ణాడెల్టాకు లాంఛనంగా జూన్ 10వ తేదీన సాగనీటిని విడుదల చేశారు. జూన్ 25వ తేదీ నుంచి అవసరాలకు అనుగుణంగా ప్రధాన కాల్వలకు సాగునీటిని విడుదల చేశారు. జూన్ చివరి నాటికి పూర్తిస్థాయిలో సాగునీరు శివారు ప్రాంతాలకు చేరింది. వేసవిలో చేసే అత్యవసర పనులు, ప్రధాన కాల్వల్లో నీటి ప్రవాహానికి అడ్డులేకుండా తూడు, నాచు, గుర్రపు డెక్కను తొలగించేందుకు ఆపరేషన్ అండ్ మెయింటినెన్స్ (ఒఅండ్ఎం) కింద ప్రతి ఏడాది ప్రభుత్వం నిధులు కేటాయిస్తుంది. జిల్లాలో ఉన్న 21 మేజర్ డ్రైన్లు 537.87 కిలోమీటర్ల మేర, 59 మీడియం డ్రైన్లు 470.605 కిలోమీటర్ల మేర, 702 మైనర్ డ్రైన్లు 1,755.875 కిలోమీటర్ల మేర ప్రవహిస్తున్నాయి.

విజయవాడ కెసి, కెఇ, సెంట్రల్, గుడివాడ డ్రైనేజీ డివిజన్ల పరిధిలోని 208 పంట కాల్వలతోపాటు మురుగు కాల్వలు ఓఅండ్ఎం పనులకు రూ.45.88 కోట్లతో జలవనరుల శాఖ ప్రతిపాదించింది. అయితే రూ.29.25 కోట్ల అంచనాలతో ఉన్న పనులకు మాత్రమే ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇప్పటికే జలవనరుల శాఖ టెండర్లు పిలిచింది. ఈనెల 5 నుంచి 13వ తేదీ వరకు ఈ టెండర్లను ఓపెన్ చేసి గుత్తేదారులను ఖరారు చేయనున్నారు. పనులు తగ్గించుకున్న గుత్తేదారులకు వర్క్ ఆర్డర్లు ఇచ్చి, వారు పనులు ప్రారంభించే నాటికి పుణ్యకాలం గడిచిపోతే అవకాశం ఉంది. పంట కాల్వలు, డ్రెయినేజీల్లోని తూడు, గుర్రపుడెక్కను చంపేందుకు రసాయనాలు పిచికారీ చేస్తారు. ఈ పనులకు సంబంధించి ఎప్పుడు టెండర్లు పిలుస్తారు, ఎప్పటికి సాగునీటి కాల్వలు, డ్రెయినేజీల్లో రసాయనాలు పిచికారీ చేస్తారనేది ప్రశ్నార్థకంగా ఉంది. ఏటా మాదిరిగానే కాల్వలకు నీటిని వదిలే సమయంలో రసాయనాలు పిచికారీ చేసినట్లుగా చూపి కాంట్రాక్టర్లు బిల్లులు చేసుకుంటారా అనే అనుమానాలూ లేకపోలేదు. ప్రకాశం బ్యారేజీ దిగువన కష్ణా తూర్పు డెల్టా పరిధిలో కష్ణా, పశ్చిమగోదావరి ఉమ్మడి జిల్లాల్లోని 7.37 లక్షల ఎకరాల్లో వ్యవసాయ పంటలు, ఆక్వా సాగవుతున్నాయి. బందరు, కష్ణా ఈస్టు బ్యాంక్ కెనాల్ (కెఇబి), ఏలూరు, రైవస్ కాల్వల ద్వారా ఖరీఫ్, రబీ పంటలకు సాగునీరు, ప్రజలకు తాగునీటి అవసరాల కోసం ఏటా 100.59 టిఎంసిలను అధికారులు విడుదల చేస్తున్నారు. ఈ కాల్వలతోపాటే అధిక వర్షాల సమయంలో పంటలు ముంపు బారిన పడకుండా అదనపు నీటిని వేగంగా సముద్రంలోకి తరలించేందుకు వేలాది కిలోమీటర్ల మేర మేజర్, మీడియం, మైనర్ డ్రైన్లు డెల్టాల్లో ఉన్నాయి. కాల్వల నిర్వహణ సరిగా లేక పంటల సాగు సమయంలో నీటి ఎద్దడి ఎదురవుతోంది. డ్రైనేజీ వ్యవస్థ నిర్వహణ సరిగా లేక ముంపు కారణంగా రైతులు నష్టపోతున్నారు. ప్రధాన కాల్వలు, వాటికి అనుబంధంగా ఉన్న బ్రాంచి కాల్వలకు కనీస మరమ్మతులు చేయకపోతే శివారు ప్రాంతాల భూములకు ఎంతమేర సాగునీరు అందుతుందనేది ప్రశ్నార్థకమే. ఈ రెండింటికీ అనుబంధంగా ఉన్న బ్రాంచి కాల్వల్లో డ్రాప్‌లు, రెగ్యులేటర్లకు మూడేళ్లుగా కనీస మరమ్మతులు చేపట్టలేదు. ప్రధాన మురుగు కాల్వలు చాలావరకూ పూడిపోయాయి. కొన్ని ప్రధాన కాల్వలకు మరమ్మతులు చేసినా, ఆ పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు సక్రమంగా చేయలేదనే ఆరోపణలు ఉన్నాయి. మరికొన్ని పనులు ప్రారంభానికి నోచుకోలేదు. కొన్నిచోట్ల మురుగు కాల్వగట్లు ఆక్రమణలకు గురికావడంతో వెడల్పు తగ్గిపోతోంది. దీంతో మురుగు ప్రవాహంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అయితే గుర్రపుడెక్క, నాచు నిర్మూలనకు రసాయనాలను పిచికారి చేయడం పరిపాటిగా వస్తోంది. దీంతో గుర్రపుడెక్క, నాచు, తూడు ఎండిపోయిన తర్వాత కాల్వల నుంచి తొలగిస్తారు. ఇది ప్రతి ఏడాది తూతూమంత్రంగా జరిగే కార్యక్రమమే. మరోవైపు ఒఎఎం కింద చేపట్టే పనులు కాంట్రాక్టర్లకు, శాఖ అధికారులకు కల్పతరువుగా మారాయి. ప్రతి ఏడాది మేలో నిర్వహించాలని రైతులు కోరుతున్నా అందుకు భిన్నంగా కాల్వలకు సాగునీరు విడుదల చేసిన అనంతరం పనులు ప్రారంభించి తూతూ మంత్రంగా చేసి చేతులు దులుపుకోవడం కాంట్రాక్టర్లకు పరిపాటిగా మారింది. సకాలంలో కాల్వల మరమ్మతులు చేపట్టాలని రైతాంగం ఎన్నిసార్లు డిమాండ్ చేసినా అధికారులుగానీ, ప్రజాప్రతినిధులుగానీ పట్టించుకోవడంలేదు. దీంతో ప్రతి ఏడాది ఆయకట్టు శివారు రైతాంగానికి ముంపు బెడద తప్పడం లేదు. కాల్వలు సక్రమంగా ప్రవహించేలా యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు నిర్వహించాలని రైతాంగం డిమాండ్ చేస్తోంది.

రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా ప్రభుత్వం కృషి

ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఈ ఏడాది మొదటి విడత కింద 1,27,954 మంది రైతులకు రూ.95 కోట్ల 96 లక్షల 55 వేల ఆర్థిక సహాయం చేసినట్లు చెప్పారు. ఈమొత్తంలో సొంత వ్యవసాయ భూమి కలిగిన లక్ష 27వేల 739 మంది రైతు కుటుంబాలకు రూ.95 కోట్ల 80 లక్షల 43 వేలు, అటవీ భూములను సాగు చేసుకుంటున్న 215 మంది రైలు కుటుంబాలకు రూ.1 కోటి 61లక్షల 25 వేలు లబ్ధి చేకూరనున్నదన్నారు. ఇప్పటివరకు ఐదు విడతలుగా 1,34,338 మంది రైతు కుటుంబాలకు 748 కోట్లా 43 లక్షల 19 వేల రూపాయలను ఆర్థిక సహాయం అందించినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో మాజీ మంత్రి, పశ్చిమ ఎంఎల్‌ఎ వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత మార్చి, ఏప్రిల్, మే నెలల్లో కురిసిన ఆకాల వర్షాలకు జిల్లాలో 1070.41 హెక్టార్లలో దెబ్బతిన మొక్కజొన్న, జొన్న, వరి, మినుము, నువ్వులు, పెసర పంటల సంబంధించి 1581 మంది రైతులకు రూ.130.55 లక్షల మేర పెట్టుబడి రాయితీ కింద రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. తొలుత రైతు సాధికార సంస్థ, ప్రకృతి వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు టి. శ్రీకాంత్, బి.శివరామకృష్ణ, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎస్ నాగమణెమ్మ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి కె. బాలాజీ కుమార్, ఏపియంఐపి డిడి షేక్ సుబాని, జిల్లాకు చెందిన వ్యవసాయ అధికారులు యం. రత్నశ్రీ, యం. సప్న, యు.ఊర్మిళ, ఏవివి అనిత భాను పాల్గొన్నారు.

ఉయ్యూరులో జరిగిన సభలో కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ జిల్లాలో 2023 - 24 మొదటి విడత వైఎస్సార్ రైతు భరోసా - పి ఎంకిసాన్ పథకానికి 1 లక్షా 55 వేల మంది రైతులకు రూ.116 .25 కోట్లను వారి ఖాతాలలో జమ చేసినట్లు చెప్పారు. ఈ విడతలో 1,46,943 మంది రైతులకు, 8046 మంది కౌలు రైతులకు, 15 మంది అటవీ భూముల సాగుదారులకు నిధులు జమ చేసినట్లు చెప్పారు. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్, మే నెలల్లో కురిసిన అకాల వర్షాల కారణంగా 2200.55 హెక్టార్లలో వ్యవసాయ, ఉద్యాన పంటలు 33 శాతం పైబడి నష్ట పోయిన 2871 మంది రైతులకు రూ.2.45 కోట్ల మేర ఇన్‌పుట్ సబ్సిడీని వారి ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. అలాగే అకాల వర్షాలకు కల్లాల్లో ఉండి 50 శాతంపైగా దెబ్బతిన్న 125 ఎకరాలలోని 138 మంది మొక్కజొన్న, జొన్న రైతులకు క్వింటాలుకు రూ.500 చొప్పున రూ.41 లక్షలు వారి బ్యాంక్ అక్కౌంట్లలో జమ చేసినట్లు చెప్పారు. అనంతరం సభా ప్రాంగణం సమీపంలో ఏర్పాటు చేసిన పట్టు పరిశ్రమ, ఉద్యానవన, వ్యవసాయ శాఖ స్టాళ్లను పరిశీలించారు, అలాగే సబ్సిడీపై అందజేయనున్న ట్రాక్టర్లు హార్వెస్టర్లు, వివిధ వ్యవసాయ పరికరాల యంత్ర సామాగ్రిని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణరావు, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ తాతినేని పద్మావతి, ఏఎంసీ చైర్మన్ వల్లభనేని వెంకటేశ్వరరావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారిణి విజయభారతి, ఉద్యానవన శాఖాధికారిణి జ్యోతి, పశుసంవర్ధక శాఖ అధికారి చంద్రశేఖర్, కంకిపాడు జడ్పిటిసి బి కోటేశ్వరరావు, ఎంపీపీ కల్పనా కుమారి, వ్యవసాయ శాస్త్రవేత్తలు, డాక్టర్ గిరిజారాణి డాక్టర్ సుధారాణి, జిల్లా వ్యవసాయ శాఖ ఏడి నీలం మణిధర్ పాల్గొన్నారు.

లీగల్ ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్‌జడ్జి కోర్టు, మంగళగిరి.
ఓ.యస్.నెం. 63/2019

బిట్వీన్:
కొల్లిపర నాగేశ్వరరావు (డైడ్) మరియు ఒకరు ...వాదులు
అండ్
యలమంచిలి సూరయ్య మరియు ఇతరులు .... ప్రతివాదులు

టు:
ప్రతివాది నెం.4 : ఘన్నమనేని రమేష్‌బాబు, తండ్రి సూర్యనారాయణ, వయస్సు 49 సంIIలు, నివాసం, డోర్ నెం. 59ఎ-8/11-6/3, ప్లాట్‌నెం.103, మారుతి కో-ఆపరేటివ్ కాలనీ, పటమట, విజయవాడ.

పై నెంబరు దావాలో ప్రతివాది నెం.4 అయిన మీకు సమన్లు నిమిత్తం గౌరవనీయులైన కోర్టువారు ది. **19-6-2023**వ తేదీకి వాయిదా వేసియున్నారు. ఆ తేదీన ఉదయం **10-30** గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై మీ యొక్క అభ్యంతరాలను తెలుపగలరు. లేనియెడల ఈ పరోక్షమందు నిర్ణయించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)
వాయిదాతేది: 19-6-2023

ఇట్లు
కె.వకుళాదేవి
అడ్వకేట్,
డోర్ నెం.5-20, వణుకూరు,
పెనమలూరు, కృష్ణాజిల్లా.
విజయవాడ.
ది.01-6-2023
సెల్ : 9392922017

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి కోర్టు, గుడివాడ
ఇ.పి. నెం. 36/2022 ఇన్ ఓ.యస్. 241/2016

బిట్వీన్
నక్క వెంకటేశ్వరరావు, తండ్రి : రాఘవులు, కపిలేశ్వరపురం గ్రామం, పమిడిముక్కల మండలం, ... డిహెచ్.ఆర్.
మరియు
కంటె నాగప్రసాద్, తండ్రి : నాగేంద్రరావు, డోర్ నెం. 16-171, కోటిరెడ్డిపేట, పామర్రు గ్రామం, పామర్రు మండలం .... జెడిఆర్

పై నెంబరు ఇ.పి.లో శ్రీ కోర్టువారు సిపిసి ఆర్డరు 21 రూల్ 64 క్రింద కోర్టువారిచే జారీ చేయబడిన నోటీసును జెడిఆర్‌కు పేపరు ప్రకటన ద్వారా అమలు చేయుటకు శ్రీ కోర్టువారు ఉత్తర్వులను జారీ చేసి జెడిఆర్ హాజరు అగుటకు ఇ.పి.ని ది. 16-6-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు తేదీన జెడిఆర్ స్వయంగా గానీ, వారి అడ్వకేటు గారి ద్వారా గాని ఉదయం 10-30 గం.లకు పై కోర్టులో పై తేదీన హాజరు కావలయును. అట్లు హాజరు కాని యెడల పై నెంబరు గల ఇ.పి.ని జెడిఆర్ పరోక్షమందు వారికి వ్యతిరేకంగా తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం)
గుడివాడ
తేది: 28-5-2023

ఎస్.వి.పాండురంగారావు,
అడ్వకేటు, గుడివాడ.

In the court of the VII Addl. District and Sessions Judge at Vijayawada
I.A. No. 939/2022 in IA 237/2019 in OS No. 33/2016

Between
Smt. Tahira Begum ... Petitioner
And
Sheriff Saleemuddin Ahmed and Others ... Respondants

Respondant No.7 : C.V. & Co, Rep by its Prop. Chalasani Venkat, S/o Ch.Ajay Kumar, D.No. 40-10-2B, Flat No.FF1, Rama Priya Residency, Moghalrajpuram, Vijayawada.

పై నెంబరు పిటీషనులో 7వ రెస్పాండెంటు అయిన మీకు పై పిటీషను నోటీసులు పంపగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా సదరు పిటీషను సంగతులు తెలియ జేయవలసినదిగా పై కోర్టువారు ఆదేశించి యున్నారు. కావున ది. 15-6-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా మీ న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలుపుకొన వలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరని యిందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 15-6-2023

ఇట్లు
బి.సూర్యనారాయణకుమార్,
అడ్వకేట్,
మొఘల్‌రాజపురం, విజయవాడ.
విజయవాడ.
ది.01-6-2023
సెల్ : 98480 17859

మహారాజశ్రీ గుడివాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో
ఇ.పి. నెం. 1/2023 ఇన్ ఓ.యస్. 169/2018

బిట్వీన్
కె.అప్పలరాజు. .... డిహెచ్ఆర్
అండ్
1) కె.సరోజిని (డైడ్) 2) కె.లత
3) ఎం.మౌనిక 4) కె.జ్యోతి
5) డి.దుర్గాభవాని ... జెడిఆర్స్

పై నెంబరు కేసులోని 2వ జెడిఆర్ అయిన కంచర్ల లత అను వారికి కోర్టు ద్వారాను మరియు రిజిష్టర్ పోస్టు ద్వారాను అనేక పర్యాయములు Order 21 Rule 22 & 151 CPC ప్రకారము నోటీసులు పంపినను అమలు జరగనందువలన శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం ఈ ప్రకటన వేయడమైనది. పై కేసులో 2వ జెడిఆర్ అయిన కంచర్ల లత భర్త: లేటు వెంకటేశ్వరరావు, నివాసం: ఈదులమద్దాలి, పెదపారుపూడి మండలం, అను వారు ది. 21-6-2023వ తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టు జడ్జి గారి ముందు స్వయంగా గాని లేదా ప్లీడరుగారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలియపర్చవలయును. లేనియెడల మీ పరోక్షమందు పై నెంబరు కేసును తీర్మానం చేయుదురని తెలియపర్చుడమైనది.

(శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం)
వాయిదాతేది: 21-6-2023

నందమాల వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు,
M.Com., B.L.
Advocate & Ex.AGP,
Gudivada.
Cell : 98850 97277

పిల్లల హక్కులు కాపాడాలి

ప్రజాశక్తి-గన్నవరం

బాలల హక్కుల పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని గుడ్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ చిప్పాడ చంద్రశేఖరరావు కోరారు. గన్నవరంలోని జెడ్పీ

బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ప్రపంచ బాలల దినోత్సవం, ప్రపంచ పాల దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చిప్పాడ చంద్రశేఖరరావు మాట్లాడుతూ 1989లో ఐక్య రాజ్య సమితి, ప్రపంచ బాలల హక్కుల కోసం, వారి భావాలను, వారి సమాచారాన్ని ఒకరికి ఒకరు పంచుకోవడం కోసం ప్రతిపాదనను చేయగా 191 దేశాలు ఆమోదిస్తూ సంతకాలు చేశాయన్నారు. ఐక్య రాజ్య సమితి 2000లో జూన్ ఒకటోతేదీన ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ పాల దినోత్సవంగా నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాకర్స్ నాయకులు చిల్లపల్లి శ్రీనివాసరావు,అసోసియేషన్ కార్యదర్శి డి.విక్టర్ బాబు, జెడ్పి బాలుర ఉన్నత పాఠ శాల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ధనియాల నాగరాజు, బ్యాంక్ మధు, కరాటే మాస్టర్ యు.వెంకట్రావు, పలువురు వాకర్లు సభ్యులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

స్థానిక వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్లు పంపిణీ చేశారు. వాసవి

డబ్బులు అందజేస్తున్న ప్రతినిధులు

క్లబ్ మండల అధ్యక్షురాలు కొల్లిపర అనసూయ నివాస గృహం వద్ద గురువారం 10 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి రూ.200 చొప్పున ప్రతినెలా మాదిరిగానే రూ.3000 అందజేశారు. అనంతరం అనసూయ పుట్టినరోజును పురస్కరించుకుని కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వాసవి జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ గాదె మోహన్ బాబు, జోన్ చైర్మన్ బచ్చు జగన్ వెంకట మురళీకృష్ణ, కోశాధికారి కొప్పు రావూరి మల్లేశ్వరి, వైస్ ప్రెసిడెంట్ కొత్త వెంకట కుటుంబరావు, మాజీ సెక్రటరీ చిత్తూరు కృష్ణమోహన్, కొల్లిపర పార్థు తదితరులు పాల్గొన్నారు.

వరిగడ్డి వామి దగ్ధం

ప్రజాశక్తి-ఘంటసాల

ఘంటసాల మండలం దాలిపర్రు గ్రామంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో ఐదు ఎకరాల వరిగడ్డి వామి దగ్ధమైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. గ్రామస్తులు అందించిన వివరాల మేరకు దాలిపర్రు గ్రామానికి చెందిన కొండేటి శ్రీను వరిగడ్డి వామి అగ్నిప్రమాదంలో దగ్ధమైంది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించడమే కాక మంటలు ఆర్పేందుకు ప్రయత్నం చేయడంతో అదుపులోకి వచ్చాయి. లేకుంటే పక్కనే ఉన్న పూరి గుడిసెలు పై పడి మరింత నష్టం వాటిల్లేదని స్థానికులు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.30వేల ఆస్తినష్టం సంభవించినట్లుగా సమాచారం.

మంటలను ఆర్పుతున్న స్థానికులు

వైసిపి వైపు ఎంపి కేశినేని చూపు?

తాజాగా వైసిపి ఎంఎల్‌లతో కలిసి కార్యక్రమాలు

నందిగామ, మైలవరంలో వ్యాఖ్యలపై సర్వత్రా చర్చ

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాసరావు (నాని) ఏది చేసినా సంచలనమే అవుతోంది. గతంలో సొంతపార్టీ నేతలపై విమర్శలు చేస్తూ పొలిటికల్ హీట్ సృష్టించిన నాని తాజాగా వైసిపి ఎమ్మెల్యేలతో మాట్లాడుతూ కాక పుట్టిస్తున్నారు. కేశినేని నాని అసలు వైఖరి ఏమిటో తెలియక టిడిపి నేతలు సైతం తలలు పట్టుకుంటున్నారు. తాజా వ్యాఖ్యలు, భేటీల పర్యావసానం ఎటువైపునకు దారితీస్తుందోనని సొంతపార్టీ నేతలే గుంబనంగా ఉంటున్నారు. ఆయన టిడిపిని వీడి అధికార పక్షం వైసిపిలోకి వెళ్తారనే ఊహాగానాలు హల్‌చల్ చేస్తున్నారు. ఆ మేరకు మార్గం సుగమం చేసుకునే ప్రయత్నాల్లో ఉన్నట్లు చర్చ సాగుతోంది. నాని గత కొంత కాలంగా చేస్తున్న వ్యాఖ్యలు దీనికి బలం చేకూర్చుతున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కేశినేని నాని ఇప్పటి వరకు రెండు పర్యాయాలు విజయవాడ ఎంపిగా ఎన్నికయ్యారు. 2014 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి కోనేరు రాజేంద్రప్రసాద్‌పై 74,862 ఓట్ల మెజార్టీతో గెలిచారు. 2019లో జరిగిన ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి పొట్లూరి వరప్రసాద్(పివిపి)పై 8,726 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అయితే మొదటి దఫా గెలిచిన అనంతరం రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావడం వంటి సానుకూల వాతావరణంలో ఐదేళ్లు సాఫీగానే సాగి పోయింది. 2019 ఎన్నికల తర్వాత సొంత పార్టీలోనే నానికి వ్యతిరేకత ప్రారంభమైంది. విజయవాడ మునిసిపల్ ఎన్నికల నాటికి గ్రూపు తగాదాలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. మాజీ మంత్రి దేవినేని ఉమా, మాజీ ఎమ్మెల్యే బోండా ఉమా, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్నతోపాటు నాగూల్ మీరా వంటి సీనియర్ నేతలు ఎంపి కేశినేనిని వ్యతిరేకిస్తూ వస్తున్నారు. విజయవాడ మేయర్ అభ్యర్థిగా కేశినేని నాని కుమార్తె కేశినేని శ్వేతని వ్యతిరేకించారు. ఈ విభేదాలు చివరికి ఆ పార్టీ అధినేత చంద్రబాబు వద్దకు వెళ్లాయి. ఇరుగ్రూపుల వారిని సముదాయించి కలిసి పని చేయాలని చంద్రబాబు సూచించడంతో కొంత శాంతించారు. కానీ అంతర్గతంగా విభేదాలు ఇంకా చాపకింద నీరులాగే కొనసాగుతూనే ఉన్నాయి. ఈనేపథ్యంలో కేశినేని నానికి బదులుగా ఆయన సోదరుడు చిన్నిని చంద్రబాబు తెరపైకి తెచ్చారు. విజయవాడ ఎంపి అభ్యర్థి చిన్నినే అనే ప్రచారం కూడా జోరుగా సాగించారు. కొంతకాలం మౌనంగా ఉన్న ఎంపి నాని ఇటీవల వేగం పెంచారు. ఈ క్రమంలోనే మైలవరం, నందిగామలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేసిన వ్యాఖ్యలు టిడిపి పార్టీ నేతలను అయోమయంలో పడేశాయి. నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు అభివృద్ధి కాముకుడని, నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని, రాజకీయాలకు అతీతంగా ప్రజాహితం కోరుకొనే మనిషని ఆకాశానికి ఎత్తేశారు. అదే రీతిలో అసలు కార్యక్రమానికే హాజరు కానీ ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్‌ను కూడా ఎంపి కొనియాడారు. తాజాగా మైలవరం వైసిపి ఎమ్మెల్యే వసంతకృష్ణ ప్రసాద్, ఎంపి కేశినేని నాని పరస్పరం ప్రశంసల జల్లు కురిపించుకున్నారు. విజయవాడ లోక్‌సభ టికెట్ ఏ పిట్టల దొరకు ఇచ్చినా తనకు అభ్యంతరం లేదని ఎంపి కేశినేని నాని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో రెండు ఫ్లాట్‌ఫారాలు ఉన్నాయని, ఒకటి చంద్రబాబు, రెండోది జగన్ రెడ్డి అని నాని వ్యాఖ్యానించడం కొసమెరుపు. విరోధాలు చంద్రబాబు, జగన్‌ల మధ్యే గానీ తమ మధ్య లేవని కేశినేని నాని చేసిన వ్యాఖ్యలు చర్చకు దారితీశాయి. మరో వైపు గత కొంతకాలంగా అధిష్టానంపై గుర్రుగా ఉన్న కేశినేని నాని వైసిపి అధిష్టానానికి టచ్‌లో ఉన్నట్లు చర్చించుకుంటున్నారు. కొద్దిరోజుల క్రితం హైదరాబాదులో సజ్జల రామకృష్ణారెడ్డిని, ఢిల్లీలో సిఎం జగన్‌ను కూడా కలిసినట్లు ఆ పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నాయి. ఇక పార్టీలో చేరడమే తరువాయి అన్నట్లుగా ప్రచారం జరుగుతోంది.

వైసిపి పాలనలో పెరిగిన దాడులు: వర్ల

ప్రజాశక్తి–పెదపారుపూడి

రాష్ట్రంలో నిరంతరం దాడులు, దౌర్జన్యాలతో వైసిపి పాలన కొనసాగుతోందని టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల కుమార్ రాజా విమర్శించారు. పామర్రులోని టిడిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత టిడిపి పాలనలో చంద్రబాబు హయాంలో రెండు సెంట్లు ఇంటి నిర్మాణం కోసం స్థలం ఇచ్చారని, టిడ్కో ఇల్లు నిర్మించి పేదలకు అండగా నిలిచారన్నారు. జగన్మోహన్ రెడ్డి ఒక సెంటు పట్టా పేరుతో ప్రజల్ని మోసం చేస్తున్నారని విమర్శించారు. పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ప్రజాప్రతినిధినని మరిచిపోయి నడిరోడ్డుపై వీధి రౌడీలా మాట్లాడటం ఆయన హోదాకు అది తగదన్నారు. ప్రశ్నిస్తే పాతేస్తా అంటూ ఎమ్మెల్యే మాట్లాడటం సరికాదన్నారు. ఇసుక మాఫియాను ప్రశ్నించిన వ్యక్తిని ఇసుకలో పాతేసిన నీచమైన చరిత్ర కలిగిన వ్యక్తి నోటి నుండి ఇంతకంటే మంచి మాటలు ఎలా వస్తాయన్నారు. హత్యా రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా వైసిపి ప్రభుత్వం నిలుస్తోందన్నారు. అలాంటి పార్టీలో ఉండేవారు దాడులు, దౌర్జన్యాలు, హత్యలు కాక ఇంకేం చేస్తారని ప్రశ్నించారు. జగన్ మోహన్ రెడ్డి ఆ పార్టీ నేతలు చేసే ప్రతి దాడికి, ప్రతి తప్పుడు కేసుకి టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే తగిన మూల్యం చెల్లించేలా చేస్తామని ఆయన హెచ్చరించారు.

బండి రామకృష్ణ ఆర్థిక చేయూత

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మచిలీపట్నం మండలం సీతారామపురం గ్రామంలో ఆర్థిక ఇబ్బందుల్లో ఉండి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.40 వేలు ఆర్థిక సహాయాన్ని



నగదు అందజేస్తున్న రామకృష్ణ

జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ గురువారం అందజేశారు. ఈ రామకష్ణ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉండి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న కాసగాని వీరరాఘవులుకు రూ.20 వేలు, మురారి సీతారావమ్మకు రూ.10 వేలు, పామర్తి నాంచారమ్మకు రూ.5,000, మురారి నాగమేల్లేశ్వరరావుకు రూ.5,000 అందజేశారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం గ్రామ జనసేన నాయకుడు పామర్తి రాజేష్, జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్, నాయకులు జన్ను నాగరాజు, ఈవనమణి బాబు, అర్జా రామకృష్ణ, శాయనశివ, తోట రాజేష్, వేముల చక్రి, తిరుమలశెట్టినాగరాజు, సీతారామపురం గ్రామ జనసైనికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఖచ్చితమైన కొలతలతో పనులు చేయాలి

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం)

ఉంగుటూరు మండలం పొట్టిపాడు గ్రామంలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఎంపిడిఒ జి.ఎస్.వి శేషగిరిరావు పరిశీలించారు. పనులకు

పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ శేషగిరిరావు

సంబంధించి ఖచ్చితమైన కొలతలు ఇవ్వాలనీ, మంజూరైన పనులు పూర్తి చేయలని సూచించారు. వేసవి కాలం దృష్ట్యా కూలీలకు త్రాగునీరు సదుపాయం ఉండాలని ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లను కోరారు. ఈకార్యక్రమంలో దుర్గ భవాని, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

మంచినీటి బోర్‌వెల్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం)

ఉంగుటూరు మండలం వేమండ గ్రామంలో జగనన్న కాలనీ (43 ప్లాట్స్)లో మండల పరిషత్ నిధులతో బోర్ వెల్ నిర్మాణం రూ.3.50 లక్షలతో గురువారం పనులు ప్రారభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ జి.ఎస్.వి.శేషగిరిరావు పనులు పరిశీలించి త్వరిగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. లే అవుట్‌లో ఇళ్ల నిర్మాణానికి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు నాగిరెడ్డి, పిఒఆర్‌డి ఎం.అమీర్ బాషా, షేక్ ఇబ్రహీం, ఇంజనీరింగ్ అసిస్టెంట్, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

బోర్‌వెల్ పనుల ప్రారంభంలో అధికారులు

రేపటి నుండి గ్రూప్-1 మెయిన్స్ : డిఆర్‌ఓ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

ఏపిపిఎస్‌సి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పరీక్ష కేంద్రాలను సిద్ధం చేయాలని డిఆర్‌వో కె. మోహన్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 3 నుండి 10వ తేదీ వరకు నిర్వహించే ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు చేపట్టవలసిన ఏర్పాట్లపై గురువారం నగరంలోని కలెక్టరేట్‌లో డిఆర్‌వో కె.మోహన్‌కుమార్ ఆయన ఛాంబర్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిస్క్రిప్టివ్ ఆఫ్‌లైన్ విధానంలో నిర్వహించే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 1,307 మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు. ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విజయవాడ నగరంలో కెబిఎన్ కళాశాలలో 301 మంది, పొట్టి శ్రీరాములు చలువాది మల్లిఖార్జునరావు ఇంజనీరింగ్ కళాశాలలో1006 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. ముగ్గురు జిల్లాస్థాయి అధికారులను లైజన్ ఆఫీసర్లుగా, ఇద్దరు ఛీఫ్ సూపరింటెండెంట్లు పరీక్షలను పర్యవేక్షిస్తారన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఏపిపిఎస్‌సి డిప్యూటి సెక్రటరీ అపరంజిని, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి యం.రుక్మాందగయ్య, జిల్లా యువజన సంక్షేమ అధికారి యు.శ్రీనివాసరావు, జిల్లా ఉపాధికల్పన అధికారి పి.వి రమేష్ పాల్గొన్నారు.

కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి : నరసింహారావు

ప్రజాశక్తి-వీరులపాడు: మండలంలోని జుజ్జూరు గ్రామంలో గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం కొమ్ము మధు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు పిల్లి నరసింహారావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు కార్మికులు పోరాటాలతో సాధించుకున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల పేరుతో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నిధులను ఆ రంగంలో పని చేసే కార్మికులకు అందజేయకుండా నిధులను దారి మళ్లించిందన్నారు.దారి మళ్లించిన నిధులను సంక్షేమ బోర్డుకు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఇసుక, కంకర, సిమెంట్ ధరలు పెరగడం వల్ల కార్మికులు వందలాది పని దినాలు కోల్పోయారని, వారిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ నాయకులు వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి కమల, కార్యదర్శి లాలా అహ్మద్ గౌస్, తమ్మిశెట్టి పుల్లయ్య, కలక నారాయణ, గడ్డిగోపుల యాగప్ప, వెంకట్, రత్నరాజు, గోపిశెట్టి శంకర్, ఉప్పుతల రామకృష్ణ, ఎర్రంశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సిఐకి న్యాయవాదుల సన్మానం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ లో నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన అనీష్ ను గురువారం నందిగామ న్యాయవాదులు అద్దంకి మణిబాబు షేక్ సైదా మార్కపుడి శాంతారావు కస్తాల శ్రీ చరణ్ సన్మానించి సన్మానించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ ప్రజలతో మమేకమై ప్రజల యొక్క అర్జీలపై సత్వర న్యాయం జరిగే విధముగా చూడాలని కోరారు.

వాటర్ ఫిల్టర్ బెడ్ పరిశీలన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం ఆర్‌డబ్ల్యూఎస్ వాటర్ ఫిల్టర్‌బెడ్‌ను కొండపల్లి మున్సిపాలిటీ వైఎస్‌ఆర్‌సిపి కౌన్సిలర్లు నాయకులు గురువారం పరిశీలించారు. మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ సూచనల మేరకు ఆర్‌డబ్ల్యూఎస్ వాటర్ ఫిల్టర్ బెడ్‌ను పరిశీలించినట్లు కౌన్సిలర్లు తెలిపారు. గత కొద్ది రోజులుగా కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో మంచినీటి సరఫరాలో ఏర్పడిన సమస్యలను అధిగమించడానికి తీసుకోవలసిన చర్యలపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో చర్చించి పలు సూచన లు చేశారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి గుంజశ్రీనివాస్ కౌన్సిలర్లు అడపా వెంకయ్య నాయుడు మండే చంద్రశేఖర్‌బాబు నాయకులు కుమ్మరి శ్రీనివాసరావు మామిళ్ళపల్లి ఆనంద్ పల్లపోతు బ్రహ్మజీ కుమ్మరి నాగరాజు డొక్కుమాల బాబి పాల్గొన్నారు.

15 నుండి రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఎన్టీఆర్ జిల్లా అండర్-19 బాలికల రాష్ట్రస్థాయి ఫీడ్ రేటింగ్ చదరంగం పోటీలను నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం కాంప్లెక్స్ లోని నలంద డిగ్రీ కాలేజ్ నందు ఈనెల 15వ తేదీ నుంచి 18 వ తేదీ వరకు రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు జరుగుతాయని కళాశాల ప్రిన్సిపాల్ ఎం.అనురాధ తెలిపారు. కళాశాల కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం పోటీలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోటీలకు ఆంధ్రప్రదేశ్ 26 జిల్లాల నుంచి సుమారుగా 100 మంది క్రీడాకారులు బాలికలు పాల్గొంటారని తెలపారు.ఈ పోటీలలో గెలుపొందిన మొదటి నలుగురు క్రీడాకారులను సెప్టెంబర్ నెలలో గుజరాత్ రాష్ట్రంలో 20వ తేదీ నుంచి 28వ తేదీ వరకు జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని, అన్నారు. ఈ పోటీల్లో గెలిచిన క్రీడాకారులకు 30 వేల రూపాయలు నగదు ప్రోత్సాహకరంతో పాటు మెమొంటోలు, మెడల్స్, సర్టిఫికెట్లు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి ఆర్ జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అక్బర్ పాషా, మందుల రాజీవ్, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కంచికచర్ల ఇన్‌ఛార్జి కార్యదర్శిగా మీర్జావలి

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల గ్రామ పంచాయతీ ఇన్చార్జి కార్యదర్శి గా ఎం కె మీర్జావలి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం మీర్జావలి పరిటాల పంచాయతీ కార్యదర్శి గా ఉన్నారు.ఇప్పటి వరకు ఇన్చార్జి కార్యదర్శి గా చెవిటికల్లు కార్యదర్శి కనగాల రవికుమార్ ఉన్నారు. జిల్లా ఉన్నతాధికారులు రవి కుమార్ ను కంచికచర్ల ఇన్చార్జి బాధ్యతలు నుండి తప్పించి, ఆయన స్థానంలో పరిటాల కార్యదర్శి మీర్జావలిని ఇన్చార్జిగా నియమించారు. గురువారం ఎంపిడిఓ కె బాల శంకరరావు మీర్జావలి కి కంచికచర్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి గా ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. మీర్జవలి ని గ్రామ పంచాయతీ సర్పంచ్ వేల్పుల సునీత, సిబ్బంది సుబ్బారావు, నాగులు మీరా తదితరులు పుష్పగుచ్ఛం అందజేశారు.

లింగాలపాడులో ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి-నందిగామ: మండలంలోని లింగాలపాడు గ్రామంలో గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా పంచాయతీ స్థలంలో ఆక్రమణలు తొలగింపు కార్యక్రమం చేపట్టారు. పంచాయతీ సెక్రటరీ రామ్ గత పది రోజుల క్రితమే ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చామని గురువారం ఆక్రమణలు తొలగింపు కార్యక్రమం చేపట్టామని గ్రామస్తులు కూడా సహకరించారని తెలిపారు. సిఐ హనీష్ ఆదేశాలు మేరకు ఎస్సై పండు దొర పోలీస్ సిబ్బంది గ్రామంలో ఆక్రమణలు తొలగించే సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లు చేశారు.

చెస్ పోటీల్లో తేజా వజ్రాక్షకు రజితం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: మే 30, 31 తేదీలలో నెల్లూరలో జరిగిన రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో నగరంలోని స్కాట్ స్పైన్ స్కూల్‌విద్యార్థి తేజా వజ్రాక్ష అండర్-10 కేటగిరిలో రజిత పతకం సాధించాడని కృష్ణా జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ యన్.ఎం.ఫణికమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం ఏడు రౌండ్లకు జరిగిన పోటీలలో తేజా వజ్రాక్ష ఐదు పాయింట్లసాధించి ప్రతిభ కనపరచినట్ల తెలిపారు. నగరంలోని స్కాట్ స్పైన్ స్కూల్‌లో ఐదవ తరగతి చదవుతుందని తెలిపార. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ సిహెచ్.ప్రతిభ, చెస్‌కోచ్ జి.రామకృష్ణారెడ్డి పాల్గొని తేజా వజ్రాక్షను అభినందించారు.

నాగార్జునకు రెండు రజిత పతకాలు

ప్రజాశక్తి-నందిగామ: న్యూఢిల్లీలో గత నెల మే 27 న జరిగిన అండర్ 14 క్యాటగిరి ఎస్‌బికెఎఫ్ నేషనల్ ఛాంపియన్షిప్- 2023 ఇందుశ్రీ ఆర్గనైజేషన్ ఇండియా వారి ఆధ్వర్యంలో జరిగిన నేషనల్ గేమ్స్‌లో శ్రీ విద్యాలో ఆరవ తరగతి చదువుచున్న వెలిశెట్టి నాగార్జున 25 ఎం ఫిస్టల్, 25 ఎం బ్యాక్ స్ట్రోక్ రెండు విభాగాల్లో రజితాలు గెలిచాడు. పట్టణానికి చెందిన న్యూ బాలాజీ ఫ్యాన్సీ అధినేత వి. సురేష్ కుమార్ కుమారుడు నాగార్జున రజితాలు సాధించడంపై పాఠశాల యాజమాన్యం చైర్మన్ కందుల మల్లిఖార్జునరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రసాద్ అభినందనలు తెలిపారు.

హెచ్‌సీజీ కేన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో ర్యాలీ

ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్సిటీ: ప్రపంచ పొగాకు రహిత దినోత్సవం సందర్భంగా హెచ్‌సీజీ క్యాన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని గురువారం నిర్వహించారు ఈ ర్యాలీలో దాదాపు 70 మంది డాక్టర్లు, ప్రభుత్వ డెంటల్ కాలేజీకి చెందిన విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. పొగాకు వినియోగం, దాని వల్ల కలిగే ముప్పుపై అవగాహన కల్పించడం ఈ ర్యాలీ లక్ష్యం. ప్రభుత్వ డెంటల్ కాలేజీ నుంచి మొదలైన ర్యాలీ దాదాపు ఒక కిలోమీటరు దూరం మహానాడు రోడ్ జంక్షన్ సర్కిల్ వరకు సాగింది. ఈ ర్యాలీలో హెచ్‌సీజీ విజయవాడ సీవోవో యువ కిశోర్ తెర్లి, డాక్టర్ కె.వి.శ్రీనివాసరావు, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, డాక్టరు అనూష, డాక్టర్ మేరీ సుజాత, ఓరల్ మెడిసిన్, రేడియాలజీ విభాగానికి చెందిన ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు. ఆనంతరం పోలీసు బెటాలియన్ కోసం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు డీజీపీ ఆఫీసులో అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. మెడికల్ డైరెక్టర్, కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ విఎస్ఎన్ రావ్ తన సందేశాత్మక ప్రసంగం ద్వారా పొగాకు ఉత్పత్తులతో తలెత్తే క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.